SK1 one NEWS HD

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

RNI APTEL / 2018/76380

జాతీయ తెలుగు దినపత్రిక

CIRCULATED AT ANDHRAPRADESH / TELANGANA AND NEW DELHI | బుధవారం 20 డిసెంబర్, 2023 | సంపుటి : 5 / సంచిక : 289 / పేజీలు : 8 / వెల : రూ.2/-



## డీజీపీగా రవిగుప్తాకు పూర్తిస్థాయి బాధ్యతలు

- ఏసీబీ డీజీగా సీవీ ఆనంద్
- రోడ్డు భద్రత అథారిటీ ఛైర్మన్‌గా అంజనీకుమార్
- హెూంగార్డ్స్ ఐజీగా స్టీఫెన్ రవీంద్ర
- పలువురు సీనియర్ ఐపీఎస్‌ల బదిలీ, పోస్టింగులు



అంజనీకుమార్ సీవీ ఆనంద్



స్టీఫెన్ రవీంద్ర శిఖాగోయల్



బి.సుమతి సౌమ్యామిశ్రా

**హైదరాబాద్:** రాష్ట్రంలో భారీ సంఖ్యలో సీనియర్ ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రవిగుప్తాను పూర్తిస్థాయి డీజీపీగా నియమించింది. ఆయనకు హెడ్ ఆఫ్ పోలీస్ ఫోర్స్ (హెచ్‌ఓపీఎఫ్)గా బాధ్యతలు అప్పగించింది. వెయిటింగ్‌లో ఉన్న కొందరికి పోస్టింగులు ఇచ్చింది. డీజీపీగా పనిచేస్తూ ఎన్నికల సంఘం సస్పెన్షన్‌కు గురై వెయిటింగ్‌లో ఉన్న అంజనీకుమార్‌ను రోడ్డు సేఫ్టీ అథారిటీ ఛైర్మన్‌గా బదిలీ చేసింది. ప్రింటింగ్ అండ్ స్టేషనరీ కమిషనర్‌గా కూడా ఆయనకు పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగించింది. వెయిటింగ్‌లో ఉన్న మరో అధికారి సీవీ ఆనంద్‌ను ఏసీబీ డైరెక్టర్ జనరల్‌గా నియమించింది. మొత్తం 20 మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ, పోస్టింగులు ఇస్తూ సీఎస్ శాంతికుమారి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

# మళ్లీ మాటల యుద్ధం

- ▸▸ నేటి నుంచి శాసనసభ సమావేశాలు
- ▸▸ పవర్ పాయింట్ ప్రజంటేషన్‌కు ప్రభుత్వం సిద్ధం
- ▸▸ ఆర్థిక, సాగునీరు, విద్యుత్ రంగాలపై సన్నాహాలు
- ▸▸ తమ పీపీటీకి అనుమతి ఇవ్వాలన్న భారాస

**హైదరాబాద్:** శాసనసభ సమావేశాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ (పీపీటీ) ఇవ్వాలని నిర్ణయించడంతో దీటుగా తాము కూడా ప్రజంటేషన్ ఇచ్చేందుకు భారాస సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో సభలో మరోసారి చర్చలు వాడీవేడిగా కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చ సందర్భంగా ఇటీవల అసెంబ్లీలో అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల తూటాలు దూసుకెళ్లాయి. మూడు రోజుల విరామం అనంతరం సభ బుధవారం ఉదయం 11 గంటలకు ప్రారంభం కానుంది. తొలుత సంతాప తీర్మానాలు ప్రవేశపెడతారు. అనంతరం 'తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు- శ్వేత పత్రం'పై లఘు చర్చ ఉంటుంది. ఈ మేరకు రాష్ట్ర శాసన సభ కార్యదర్శి డాక్టర్ వి.నరసింహాచార్యులు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. గురువారం కూడా సమావేశాలు కొనసాగే అవకాశాలున్నాయి. రెండో రోజు ప్రభుత్వం.. విద్యుత్‌పై శ్వేతపత్రం విడుదల చేసి, చర్చించే అవకాశం ఉంది. గత తొమ్మిదిన్నరేళ్లలో రాష్ట్రం తీవ్రమైన అప్పుల ఊబిలో కూరుకుపోయిందని సీఎం ఇప్పటికే వెల్లడించారు. వీటిపై శాసనసభ వేదికగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వాలని ఆయన నిర్ణయించారు. బుధవారం నాటి చర్చలో ఆర్థిక రంగ పరిస్థితులపై రాష్ట్ర ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వనుంది. ప్రతిపక్ష భారాస కూడా అధికార పక్షాన్ని దీటుగా ఎదుర్కొనేందుకు సన్నద్ధమవుతోంది. ఈ విషయంపై పార్టీ అధినేత కేసీఆర్‌తో ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు మంగళవారం భేటీ అయినట్లు తెలిసింది. తొమ్మిదిన్నరేళ్ల భారాస పాలనపై కాంగ్రెస్ అసత్య ప్రచారం చేస్తోందని, దీన్ని సమర్థంగా తిప్పికొట్టాలని కేసీఆర్ దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. అనంతరం కేటీఆర్, హరీశ్‌రావు, ఇతర ముఖ్యనేతలు విడిగా సమావేశమై.. బుధవారం అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించినట్లు తెలిసింది. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చే

..2వ పేజీలో



శాసనసభ సమావేశాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ (పీపీటీ) ఇవ్వాలని నిర్ణయించడంతో దీటుగా తాము కూడా ప్రజంటేషన్ ఇచ్చేందుకు భారాస సన్నద్ధమవుతోంది.

## రాష్ట్రం అప్పు రూ.6,85,765 కోట్లు



నేడు అసెంబ్లీలో సర్కారు వివరణ

### బడ్జెట్ అంచనాలకు, ఖర్చుకు మధ్య 20 శాతానికి పైగా తేడా

### శ్వేతపత్రంలో భాగంగా వెల్లడించనున్న ప్రభుత్వం

**హైదరాబాద్:** రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై 'పదేళ్ల బీఆర్ఎస్ విధ్వంసం-ఆర్థిక అరాచకం'పేరుతో విడుదల చేయనున్న శ్వేతపత్రంలో భాగంగా 1956-2014 మధ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టిన ఖర్చులో తెలంగాణకు వచ్చిన వాటా, తద్వారా జరిగిన అభివృద్ధి, సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాల కోసం చేసిన అప్పుల గురించి వివరించనున్నట్లు సమాచారం. అలాగే 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 2023-24 బడ్జెట్ ప్రతిపాదనలతో కలిపి మొత్తం అంచనాలు, జరిగిన ఖర్చుతో పాటు అప్పుల గురించి శాసనసభకు తెలియజేయనున్నట్టు అధికారవర్గాలు వెల్లడించాయి. గత పదేళ్లలో ప్రభుత్వం చేసిన బడ్జెట్ ప్రతిపాదనలకు, ఖర్చుకు పొంతన లేదని, రెండింటికీ మధ్య సుమారు 20 శాతం తేడా ఉందంటూ గణాంకాలు వెల్లడించనున్నట్లు తెలిపాయి. 2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి 2023-24 వరకు మొత్తం రూ.14,87,834 కోట్లను ప్రతిపాదిస్తే, ఖర్చు చేసింది కేవలం రూ.12,24,877 కోట్లు మాత్రమేనని ప్రభుత్వం వివరించనుంది.

**అప్పులు ఇలా..!** 'తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి రూ.75 వేల కోట్ల అప్పు ఉంటే గత పదేళ్లలో అది రూ.6,85,765 కోట్లకు

..2వ పేజీలో



## ఆంధ్రప్రదేశ్‌లో 17 మంది ఐఏఎస్ అధికారుల బదిలీ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 17 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. వారి వివరాలు ఇలా ఉన్నాయి.

స్పోర్ట్స్ అథారిటీ వైస్ చైర్మన్‌గా ధ్యాన్‌చంద్ర
విలేజ్, వార్డ్ సెక్రటరీ డైరెక్టర్‌గా టీఎస్ చేతన్
బీసీ వెల్ఫేర్ డైరెక్టర్‌గా జె. శివ శ్రీనివాస్
తిరుపతి జాయింట్ కలెక్టర్‌గా శుభం బన్సాల్
విలేజ్, వార్డు సెక్రటేరియట్ ఏడీగా గీతాంజలి శర్మ
ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ సీఈవోగా మాధవన్
మిడ్ డే మీల్స్ స్పెషల్ ఆఫీసర్‌గా ఎస్ఎస్ శోభిక
సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా అభిషేక్ కుమార్
అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా కె.కార్తీక్
పాడేరు సబ్ కలెక్టర్‌గా పెద్దిటి ధాత్రిరెడ్డి
పెనుకొండ సబ్ కలెక్టర్‌గా అపూర్వ భరత్
కొవ్వూరు సబ్ కలెక్టర్‌గా అశుతోష్ శ్రీవాత్సవ
కందురకూరు సబ్ కలెక్టర్‌గా గొబ్బిల విద్యాధరి
తెనాలి సబ్‌కలెక్టర్‌గా ప్రకార్ జైన్
మార్కాపురం సబ్ కలెక్టర్‌గా రాహుల్ మీనా
ఆదోని సబ్ కలెక్టర్‌గా శివ్ నారాయణ్ వర్మ
రంపచోడవరం సబ్ కలెక్టర్‌గా ఎస్.ప్రశాంత్‌కుమార్‌లు నియమితులయ్యారు.

## మంటలు రేపిన..

# మాక్ పార్లమెంట్!


### సస్పెన్షన్లపై పార్లమెంటు ఆవరణలో విపక్షాల నిరసన

### రాజ్యసభ ఛైర్మన్‌ను వ్యంగ్యంగా అనుకరించిన ఎంపీ కల్యాణ్ బెనర్జీ



- ▸▸ వీడియో తీసిన రాహుల్‌గాంధీ
- ▸▸ మానసిక క్షోభకు గురయ్యా: ధన్‌ఖడ్
- ▸▸ నా కులాన్ని, నేపథ్యాన్ని కించపరిచారు
- ▸▸ అత్యంత సిగ్గుచేటంటూ మండిపాటు
- ▸▸ నవ్వుల్లో మునిగిన ఎంపీలు, వీడియో తీసిన రాహుల్
- ▸▸ దారుణమైన మానసిక క్షోభకు గురయ్యా: ధన్‌ఖడ్
- ▸▸ విపక్షాల సంస్కారానికి నిదర్శనం: బీజేపీ

2 లో






**న్యూఢిల్లీ:** పార్లమెంటు ఉభయ సభల నుంచి తమ సస్పెన్షన్‌ను నిరసిస్తూ విపక్ష ఎంపీలు చేపట్టిన కార్యక్రమం తీవ్ర రాజకీయ దుమారానికి తెర తీసింది. విపక్ష ఇండియా కూటమికి చెందిన రాజ్యసభ, లోక్‌సభ సభ్యులు మంగళవారం ఉదయం పార్లమెంటు ఆవరణలోని మకర ద్వారం మెట్లపై మాక్ పార్లమెంటు నిర్వహించారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీతో పాటు పలు విపక్షాల సభ్యులు అందులో పాల్గొన్నారు. మోదీ ప్రభుత్వ తీరును నిరసిస్తూ అచ్చంగా సభల్లో మాదిరిగానే సభ్యులంతా నినాదాలతో హెూరెత్తించారు. పార్లమెంటు భద్రతా వైఫల్య ఘటనపై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఉభయ సభల నుంచి విపక్ష సభ్యులను భారీగా సస్పెండ్ చేస్తున్న తీరును తీవ్రంగా ఆక్షేపించారు. పాలక పక్షానివి నియంతృత్వ పోకడలంటూ దుమ్మెత్తిపోశారు. పార్లమెంటులో అధికార పక్షానికి చెందిన సభ్యుల వ్యవహార శైలిని వ్యంగ్యంగా అనుకరించారు. ఆ క్రమంలో తృణమూల్ కాంగ్రెస్ లోక్‌సభ సభ్యుడు కల్యాణ్ బెనర్జీ ఉన్నట్టుండి లేచి నిలబడి రాజ్యసభలో ఛైర్మన్, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ నడక తీరును, హావభావాలను, ఆయన సభను నిర్వహించే తీరును రకరకాలుగా అనుకరిస్తూ ఎద్దేవా చేశారు. అచ్చం ధన్‌ఖడ్ మాదిరిగానే కాస్త వెనక్కు వంగి నిలబడి, 'వెన్నెముక' అంటూ పలు అభ్యంతరకర వ్యాఖ్యలు

సీమకిరణం
బుధవారం 20 డిసెంబర్, 2023

# రాష్ట్రం అప్పు రూ.6,85,765 కోట్లు

**(మొదటిపేజి తరువాయి)** చేరింది. అందులో ద్రవ్య జవాబుదారీ బడ్జెట్ నిర్వహణ చట్టం (ఎఫ్ఆర్‌బీఎం) పరిమితులకు లోబడి తెచ్చిన అప్పు రూ.3.89 లక్షల కోట్లయితే, వివిధ కార్పొరేషన్లు, స్పెషల్ పర్పస్ వెహికిళ్లు, సంస్థలకు గ్యారంటీల ద్వారా ప్రభుత్వం రూ.1.27 లక్షల కోట్లకు పైగా సమకూర్చి ఖర్చు పెట్టింది. మరో రూ.1.09 లక్షల కోట్లను గ్యారంటీలిచ్చి కార్పొరేషన్ల ద్వారా ఖర్చు పెట్టింది. ఇక ప్రభుత్వ గ్యారంటీలు లేకుండా రూ.60 వేల కోట్ల మేర కార్పొరేషన్లే నేరుగా అప్పులు చేశాయి..'అని విశదీకరించనున్నారు. 'రాష్ట్రం ఏర్పాటైన తర్వాత రూ.12 లక్షల కోట్లకు పైగా కేవలం మిషన్ భగీరథ, సీతారామ, కాళేశ్వరంతో పాటు కొంతమేర పాలమూరు-రంగారెడ్డి



ప్రాజెక్టు కోసం ఖర్చు పెట్టారు. ఆర్అండ్‌బీ, మున్సిపల్ శాఖల్లో కొంత వెచ్చించి మౌలిక సదుపాయాలు సమకూర్చారు. అయితే 1956 నుంచి 2014 వరకు అన్ని బడ్జెట్‌లు కలిపి తెలంగాణకు వచ్చి న వాటా కేవలం రూ.5 లక్షల కోట్లకు పైగా మాత్రమే. ఈ తక్కువ మొత్తంతోనే నాగార్జున సాగర్ నుంచి కృష్ణా, గోదావరి నదులపై అనేక ప్రాజెక్టులు, ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలు, వైద్యసంస్థలు, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ లాంటి ప్రజల జీవన ప్రమాణాలను పెంచే ఇతర సంక్షేమ పథకాలను గత ప్రభుత్వాలు అమలు చేశాయి..' అని వెల్లడించనున్నట్టు తెలుస్తోంది.

## మళ్లీ మాటల యుద్ధం

**(మొదటిపేజి తరువాయి)** అంశాలపై శాసనసభలోనే తాము కూడా పీపీటీ ద్వారా వాదన వినిపించాలని భారాస నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన సమాచారాన్ని ఇప్పటికే సేకరించింది. అసెంబ్లీలో పీపీటీకి తమకూ అవకాశమివ్వాలని కోరుతూ మంగళవారం శాసన సభాపతి కార్యాలయంలో భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు వినతిపత్రం అందజేశారు. 'బుధవారం నుంచి జరిగే శాసనసభ సమావేశాల్లో మా వాదనను సభ ద్వారా ప్రజలకు చెప్పవలసి ఉంటుంది. ఇందుకోసం మేం కూడా ప్రజంటేషన్‌ఇచ్చేందుకు అనుమతించాలని కోరుతున్నాం' అని భారాస వినతిపత్రంలో పేర్కొంది. దీనిపై సభాపతి ఇంకా నిర్ణయం తీసుకోలేదు. సభాపతి అనుమతిస్తే.. ఆర్థిక రంగంపై హరీశ్‌రావు, విద్యుత్‌పై జగదీశ్‌రెడ్డి, సాగునీటిపై కడియం శ్రీహరి లేదా హరీశ్‌రావులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసే అవకాశమున్నట్లు తెలిసింది.

## అంబానీ, అదానీ కాదు
# ఈ ఏడాది సావిత్రిదే

**అత్యధికంగా ఆర్జించిన వారిలో దేశీయంగా అగ్రస్థానం**

**దేశంలో అత్యంత సంపన్నుల జాబితా తీస్తే అంబానీ, అదానీ పేర్లే ముందుగా వినిపిస్తాయి. కానీ, ఈ ఏడాది అత్యధిక సంపద ఆర్జించిన జాబితాలో సావిత్రి జిందాల్ అగ్రస్థానంలో నిలిచినట్లు 'బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్' వెల్లడించింది.**



దేశంలో అత్యంత సంపన్నుల జాబితా తీస్తే అంబానీ, అదానీ పేర్లే ముందుగా వినిపిస్తాయి. కానీ, ఈ ఏడాది అత్యధిక సంపద ఆర్జించిన జాబితాలో సావిత్రి జిందాల్ అగ్రస్థానంలో నిలిచినట్లు 'బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్' వెల్లడించింది. ఆమె మొత్తం సంపద 25.3 బి.డాలర్లు. ఈ ఒక్క ఏడాదిలోనే ఆమె సంపద 9.6 బి.డాలర్లు పెరిగిందని, ఈ జాబితాలో ఆమె అందరి కంటే ముందు నిలిచారని ఆంగ్ల పత్రికలు పేర్కొన్నాయి. దేశీయ మహిళల్లో అగ్రస్థానం: జిందాల్ గ్రూప్‌ను స్థాపించిన ఓం ప్రకాశ్ జిందాల్ సతీమణే సావిత్రి జిందాల్. ఆయన మరణానంతరం ఓపీ జిందాల్ గ్రూప్ ఛైర్‌పర్సన్‌గా ఆమె వ్యవహరిస్తున్నారు. ఈ గ్రూప్‌లో జేఎస్‌డబ్ల్యూ స్టీల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ అండ్ పవర్, జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ, జిందాల్ స్టెయిన్‌లెస్ వంటి కంపెనీలు ఉన్నాయి. ఇందులో చాలా వరకు కంపెనీల షేర్లు దేశీయ మార్కెట్లో పరుగులు పెట్టడం వల్లే సావిత్రి జిందాల్ సంపద భారీగా పెరిగింది. దేశీయ కుబేరుల జాబితాలో అయిదో స్థానంలో నిలిచినా.. ఉప ఖండంలోని మహిళా సంపన్నుల జాబితాలో ఆమెదే అగ్రస్థానం. మొత్తం సంపద విషయంలో అజీమ్ ప్రేమ్‌జీ (దాదాపు 24 బి.డాలర్లు)ని సావిత్రి అధిగమించారు. శివ్‌నాడార్, కేపీ సింగ్ సైతం: ఈ ఏడాది ఎక్కువ సంపదను ఆర్జించిన వారి జాబితాలో హెచ్‌సీఎల్ టెక్ అధినేత శివ్‌నాడార్ 8 బిలియన్ డాలర్లతో రెండో స్థానంలో నిలిచారు. స్థిరాస్తి సంస్థ డీఎల్‌ఎఫ్ లిమిటెడ్ ఛైర్మన్ కేపీ సింగ్ సంపద 7.15 బిలియన్ డాలర్లు పెరగడంతో, మూడో స్థానంలో ఉన్నారు. ఆదిత్య బిర్లా గ్రూప్ ఛైర్మన్ కుమార్ బిర్లా, షాపూర్ మిస్త్రీ 6.3 బిలియన్ డాలర్ల చొప్పున సంపదను పెంచుకున్నారు. ముకేశ్ అంబానీ సంపద ఈ ఏడాది 5.2 బిలియన్ డాలర్లే పెరిగింది. సన్‌ఫార్మా ఎండీ దిలీప్ సంఘ్వి, రవి జైపురియా, ఎంపీ లోథా, సునీల్ మిత్తల్ ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదిక అనంతరం గౌతమ్ అదానీ సంపద విలువ ఈ ఏడాదిలో 35.4 బిలియన్ డాలర్లు తగ్గింది. అయినా 85.1 బి.డాలర్ల నికర సంపదతో దేశంలోని కుబేరుల్లో రెండో స్థానంలో నిలిచారు. ప్రపంచ కుబేరుల్లో 13వ స్థానంలో ఉన్న ముకేశ్ అంబానీ, దేశీయంగా తొలి స్థానంలో ఉన్నారు.

## మంటలు రేపిన..మాక్ పార్లమెంట్!

**(మొదటిపేజి తరువాయి)** చేశారు. విపక్ష సభ్యులంతా నవ్వుతూ ఆయన్ను ప్రోత్సహించగా దీన్నంతటినీ రాహుల్ తన సెల్ ఫోన్లో వీడియో తీస్తూ కన్పించారు. మరికొందరు



విపక్షసభ్యులు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభను నడిపే తీరును కూడా వ్యంగ్యంగా అనుకరిస్తూ ఆటపట్టిం చారు. ఇదంతా టీవీ చానళ్లలో లైవ్‌గా ప్రసారమైంది. ముఖ్యంగా ధన్‌ఖడ్‌ను బెనర్జీ అనుకరించిన తీరు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

**సిగ్గుచేటు: బీజేపీ...**విపక్షాల తీరుపై బీజేపీ మండిపడింది. విపక్ష సభ్యులు తమ ప్రవర్తనతో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ వ్యవస్థలను దారుణంగా హేళన చేశారని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషీ మండిపడ్డారు. ఈ చర్యతో విపక్ష ఇండియా కూటమి సంస్కారరాహిత్యం అట్టడుగుకు దిగజారిందన్నారు. ప్రజాస్వామిక విలువల పరిరక్షకుడినని చెప్పుకునే రాహుల్ తీరు ప్రజాస్వామ్యానికి, ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజలకు, దేశానికి సిగ్గుచేటంటూ ఆక్షేపించారు. వెనకబడ్డ సాదాసీదా నేపథ్యం నుంచి వచ్చి అత్యున్నత రాజ్యాంగ పదవులను అధిష్టించిన వారిని అవమానించడం ఇండియా కూటమి సంస్కృతి అంటూ బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా ఆరోపించారు. "ఓబీసీ సామాజిక వర్గానికి చెందిన ధన్‌ఖడ్‌ను అవమానించి తీరు ఇందుకు తాజా నిదర్శనం. ఓబీసీ అయిన ప్రధాని నరేంద్ర మోదీని విపక్షాలు ఎంతగా అవమానిస్తున్నదీ దేశమంతా చూస్తూనే ఉంది. ఈ విషయంలో రాహుల్‌ను కోర్టు దోషిగా కూడా తేల్చింది. రాష్ట్రపతి ముర్మును కూడా అదీర్ రంజన్ చౌధరి రాష్ట్రపత్ని అంటూ అవమానించారు" అన్నారు.

**తీరని అవమానం: ధన్‌ఖడ్..** విపక్ష సభ్యుల ప్రవర్తన అత్యంత దారుణ, సిగ్గుచేటు అంటూ రాజ్యసభ ఛైర్మన్ ధన్‌ఖడ్ మండిపడ్డారు. ఉదయం రెండుసార్లు వాయిదా పడ్డ రాజ్యసభ మధ్యాహ్నం తిరిగి సమావేశం కాగానే కాంగ్రెస్ ఎంపీ దిగ్విజయ్‌సింగ్ నినాదాలకు దిగగా కూర్చోవాల్సిందిగా ఆదేశించారు. విపక్ష ఎంపీలు తనను అనుకరిస్తూ ఎద్దేవా చేయడాన్ని ఆయన ప్రస్తావించారు. "పార్టీల మధ్య వాగ్యుద్ధాలు, పరస్పర విమర్శలు సహజమే. కాకపోతే రాజ్యసభ ఛైర్మన్, లోక్‌సభ స్పీకర్ వంటి వ్యవస్థలపై కనీస గౌరవం చూపాలి. కానీ నేనిప్పడే చానళ్లలో చూశా. ఛైర్మన్‌ను, స్పీకర్‌ను వ్యంగ్యంగా అనుకరిస్తూ ఒక ఎంపీ అత్యంత దారుణంగా ప్రవర్తిస్తుంటే మీ పార్టీ సీనియర్ నాయకుడు (రాహుల్) దాన్ని వీడియో తీస్తున్నాడు. ఆయన మీకంటే పెద్ద నాయకుడు. ఇది చాలా దారుణం. అభ్యంతరకరం. అత్యంత సిగ్గుచేటు. ఏమాత్రం అంగీకారయోగ్యం కాదు. దేనికైనా ఒక హద్దుంటుంది! కానీ ఈ దిగజారుడుతనానికి హద్దంటూ లేదా? మీకు సద్బుద్ధి కలగాలని ఆశించడం తప్ప ఏం చేయగలను?" అంటూ మండిపడ్డారు. అనంతరం మరో కాంగ్రెస్ సభ్యుడు పి.చిదంబరాన్ని ఉద్దేశించి కూడా ధన్‌ఖడ్ తన ఆవేదన వెలిబుచ్చారు. "రాజ్యసభ ఛైర్మన్ వంటి రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తిని ఒకరు వ్యంగ్యంగా అనుకరిస్తుంటే, ఇంకొకరు వీడియో తీస్తుంటే చూసి నా హృదయం ఎంతగా క్షోభిల్లి ఉంటుందో మీరే ఊహించండి! దేశాన్ని చిరకాలం పాటు పాలించిన పార్టీ రాజ్యసభ ఛైర్మన్ వ్యవస్థను ఇంత దారుణంగా అవమానించడం దారుణం. మిస్టర్ చిదంబరం! ఏమిటిది? మీకో విషయం స్పష్టంగా చెప్పదలచుకున్నా. ఈ ఉదంతంతో నా మనసు ఎంతగానో గాయపడింది. పైగా ఆ వీడియోను మీ పార్టీ ఇన్‌స్టాగ్రాంలో, పార్టీ ట్విటర్‌లో కూడా పెట్టారు. తద్వారా నా రైతు నేపథ్యాన్ని, ఒక జాట్‌గా నా సామాజిక నేపథ్యాన్ని, రాజ్యసభ ఛైర్మన్‌గా నా హోదాను... ఇలా అన్నింటినీ తీవ్రంగా అవమానించారు" అంటూ ధన్‌ఖడ్ తీవ్రంగా ఆక్షేపించారు.

# రేషన్ కార్డులు, ధరణి సమస్యలకు మీరున్న చోటే పరిష్కారం

## త్వరలో విధానాల రూపకల్పన...ప్రజావాణి అర్జీదారులతో మంత్రి పొన్నం

**ఖైరతాబాద్ :** ఇళ్లు, రేషన్ కార్డులు, ధరణి సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లో ప్రజావాణికి ప్రజలు రావాల్సిన అవసరం లేదని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ



శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. "ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో ఇందిరమ్మ ఇళ్లపై ప్రకటన చేసింది. దీనికోసం ఒక విధానాన్ని రూపొందిస్తాం. అలానే రేషన్‌కార్డులు, ధరణిపై ప్రభుత్వ విధానాలు సిద్ధమయ్యాక మీరున్న చోటనే సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉంటుంది" అని పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి మంత్రి వినతులు స్వీకరించారు. పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు 5,234 దరఖాస్తులు అందజేశారు. వాటిలో 55 శాతం రెండు పడక గదుల ఇళ్ల కోసం, 30 శాతం పింఛపై ఉన్నాయి. ఈ



సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'పదేళ్ల నుంచి బంగారు తెలంగాణ చేశామని గత ప్రభుత్వం చెప్పింది. ప్రజల సమస్యలు పరిష్కరించి ఉంటే ప్రజావాణికి ఇంత పెద్ద ఎత్తున దరఖాస్తులు ఎలా వస్తున్నాయి' అని ప్రశ్నించారు. ఈ దరఖాస్తులకు తగిన ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. "సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం, అధికారులు అంతా కలిసి ప్రజాసమస్యలను పరిష్కరిస్తున్నాం. మహిళల సౌకర్యం కోసం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. దాని కారణంగా ఆటో డ్రైవర్లకు ఇబ్బందిని పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ విషయంపై మంత్రిమండలిలో చర్చించాం" అని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు


**తరలివచ్చిన అగ్రిగోల్డ్ బాధితులు.. ఆటోడ్రైవర్లు**

రాష్ట్రంలో ఉన్న అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం అధ్యక్షుడు బాలమల్లేష్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. మహిళలకు కల్పించిన ఉచిత బస్సు సదుపాయంతో ఆటో డ్రైవర్ల బతుకులు రోడ్డున పడ్డాయని నల్గొండ జిల్లాకు చెందిన యూసుఫ్, స్వామి, పలువురు ఆటో డ్రైవర్లు వినతిపత్రం సమర్పించారు. పంచాయతీ వార్డు సభ్యులకూ గౌరవ వేతనం ఇవ్వాలని తెలంగాణ పచాయతీ వార్డు సభ్యుల సంఘం ప్రతినిధి కిన్నెర యాదయ్య వినతిపత్రం సమర్పించారు. అనంతరం ప్రజాభవన్ ఎదుట సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

**10 గంటలలోపు చేరుకోవాలి...** మంగళ, శుక్రవారాల్లో నిర్వహిస్తున్న ప్రజావాణికి దరఖాస్తులు సమర్పించే వారు ఉదయం 10 గంటలలోపే రావాలని అధికారులు స్పష్టం చేశారు. మధ్యాహ్నం 1 గంట వరకు వినతులు స్వీకరిస్తామని, అందుకోసం 10 గంటల లోపు వచ్చిన వారిని ప్రజాభవన్ లోపలికి అనుమతిస్తామని పేర్కొంటూ బోర్డులు ఏర్పాటుచేశారు.

# కిడ్నీలకు గడ్డల గండం

కొన్ని సమస్యలకు చింతించాల్సిన పనిలేదు. కొన్నింటిని అసలు నిర్లక్ష్యం చేయటానికే లేదు. కిడ్నీ తిత్తులు, గడ్డలు ఇలాంటివే. మూత్రపిండాల్లో నీటి తిత్తులు (సిస్టులు) మొలవటం పెద్ద సమస్యేమీ కాదు. కొన్ని సమస్యలకు చింతించాల్సిన పనిలేదు. కొన్నింటిని అసలు నిర్లక్ష్యం చేయటానికే లేదు. కిడ్నీ తిత్తులు, గడ్డలు ఇలాంటివే. మూత్రపిండాల్లో నీటి తిత్తులు (సిస్టులు) మొలవటం పెద్ద సమస్యేమీ కాదు. పెద్దగా అయ్యి, ఇబ్బంది పెడితే తప్ప చికిత్స కూడా అవసరం లేదు. కానీ గడ్డల్లాంటి కణితుల



విషయంలో అజాగ్రత్త పనికిరాదు. ఇవన్నీ మామూలువి కాకపోవచ్చు. నీటి తిత్తుల్లో ద్రవమే ఉంటుంది. అదే గడ్డలైతే గట్టి కణజాలంతో కూడుకొని ఉంటాయి. యాదృచ్ఛికంగా గుర్తించినా, అనుమానించి పట్టుకున్నా కొన్నింటికి సత్వర చికిత్స అవసరం. కాబట్టి కిడ్నీల్లో తలెత్తే తిత్తులు, గడ్డల మీద అవగాహన కలిగుండటం మంచిది. కిడ్నీలు కీలక అవయవాలు. ఇవి నిరంతరం రక్తాన్ని శుద్ధి చేస్తూ, వ్యర్థాలను వడగడతాయి. మూత్రం ద్వారా వాటిని బయటకు వెళ్లగొడతాయి. కిడ్నీలు సరిగా పనిచేయకపోతే వ్యర్థాలు పోగుపడి, శరీరం చెత్తకుప్పలా మారుతుంది. కాబట్టే వీటిల్లో చిన్న సమస్య తలెత్తినా పెద్ద చిక్కులు ఎదురవుతాయి. ఇక తిత్తులు, గడ్డలు (కణితులు) ఉన్నాయని తెలిస్తే? మనసులో తీవ్ర ఆందోళన మొదలవుతుంది. ఇవి పిల్లల్లో, పెద్దల్లో ఎవరిలోనైనా తలెత్తొచ్చు. కొన్నిసార్లు తల్లి కడుపులో ఉన్నప్పుడే బయటపడొచ్చు. కొందరికి మలి వయసులోనూ పుట్టుకురావొచ్చు. నిజానికి మామూలు నీటి తిత్తులతో పెద్ద ప్రమాదమేమీ ఉండదు. కిడ్నీలో మూత్రాన్ని శుద్ధి చేసే గొట్టాల్లో ఏదైనా అడ్డంకి తలెత్తితే, అక్కడ ద్రవం పోగుపడి తిత్తిలాగా తయారవుతుంది. చాలావరకివి చిన్నగానే ఉంటాయి. ఇతరత్రా సమస్యల కోసం పరీక్షలు చేస్తున్నప్పుడు యాదృచ్ఛికంగా బయటపడుతుంటాయి. కానీ కొందరిలో పెద్దగానూ ఉండొచ్చు. చిన్నవైతే అక్కడే ఉంటాయి గానీ పెద్దగా అయితే కిడ్నీలోంచి బయటకు పొడుచుకు రావొచ్చు. కొందరికి ఒకట్రెండు తిత్తులే ఉంటే మరికొందరికి పెద్ద సంఖ్యలోనూ ఉండొచ్చు. ఇక కణితుల దగ్గరికి వస్తే- కొన్ని కణితులు క్యాన్సర్లూ అయ్యిండొచ్చు. తొలిదశలో పెద్దగా లక్షణాలు ఉండకపోవటం వల్ల పైకి అంతా బాగానే అనిపించొచ్చు. కానీ లోలోపల ముదురుతూ వస్తుంటాయి. వీటి విషయంలో నిర్లక్ష్యం తగదు.

**పిల్లల్లో - రెండు రకాలు...** చిన్న పిల్లల కిడ్నీ తిత్తులు, గడ్డల విషయంలో రెండు సమస్యలను ప్రధానంగా చెప్పుకోవాల్సి ఉంటుంది. ఒకటి- మల్టీసిస్టిక్ డిస్‌ప్లాస్టిక్ కిడ్నీ (ఎంసీడీకే) జబ్బు. రెండు- విల్మ్స్ ట్యూమర్లు.

**మల్టీ సిస్టిక్ కిడ్నీ జబ్బు...** ఇది నవజాత శిశువులు, నెలల పిల్లల్లో కనిపించే సమస్య. ఆడ పిల్లల కన్నా మగ పిల్లల్లో ఎక్కువ. మల్టీ సిస్టిక్ కిడ్నీ జబ్బు పుట్టుకతో తలెత్తుతుంది. తల్లి గర్భంలో పిండం ఎదుగుతున్న దశలో కిడ్నీ సరిగా తయారు కాకపోవటం దీనికి మూలం. తల్లికడుపులో ఉన్నప్పుడో, పుట్టిన తర్వాత కొన్ని నెలలకు ఏదైనా ఇబ్బందితో స్కాన్ చేసినప్పుడో తిత్తులు కనిపిస్తుంటాయి. ఇవి పెద్దగా అవుతున్నకొద్దీ కిడ్నీ కణజాలాన్ని ఆక్రమించేస్తాయి. కిడ్నీ సైజు పెరుగుతుంది గానీ లోపలంతా తిత్తులు నిండిపోయి ఉండటం వల్ల పనిచేయదు. క్రమంగా కుంచించుకుపోతుంది. సాధారణంగా ఈ సమస్య ఒక కిడ్నీకే వస్తుంటుంది. అరుదే అయినా కొందరికి రెండు కిడ్నీల్లోనూ ఏర్పడొచ్చు. చికిత్స: సమస్య ఒక కిడ్నీకే పరిమితమైతే రెండోది బాగానే ఉంటుంది. పనిచేయని కిడ్నీ భారాన్ని తనే మోస్తుంది. అందువల్ల పెద్దగా ఇబ్బందేమీ ఉండదు. పిల్లలు మామూలుగానే ఎదుగుతారు. కొందరికి రక్తపోటు పెరగటం, మూత్ర ఇన్‌ఫెక్షన్ల వంటివి తలెత్తొచ్చు. కాబట్టి తరచూ డాక్టర్‌ను సంప్రదిస్తూ ఉండాలి. అరుదుగా కొందరిలో కిడ్నీ కుంచించకపోవచ్చు. తిత్తులు మరీ పెద్దగా ఉండి, ఇబ్బంది పెడుతుండొచ్చు. ఇలాంటివారికి శస్త్రచికిత్స చేసి కిడ్నీని తొలగించాల్సి ఉంటుంది. ఇది పనిచేయదు కాబట్టి తీసేసినా ఇబ్బందేమీ ఉండదు. ఇక పుట్టుకతోనే రెండు కిడ్నీల్లోనూ సమస్య ఉన్నట్టయితే పిల్లలు ఎక్కువ కాలం జీవించకపోవచ్చు. జీవించినా కిడ్నీ వైఫల్యం తలెత్తొచ్చు. అప్పుడు డయాలిసిస్ లేదా కిడ్నీ మార్పిడి అవసరమవుతుంది.

**విల్మ్స్ ట్యూమర్...** ఇది ఒకరకమైన కిడ్నీ క్యాన్సర్. చాలావరకు పిల్లలకే వస్తుంది. దీనికి కారణమేంటన్నది కచ్చితంగా తెలియదు. జన్యుపరమైన అంశాలు కారణం కావొచ్చు. పిండస్థ దశ కణాలు కొన్ని అలాగే ఉండిపోయి, డీఎన్ఏలో మార్పుల మూలంగా ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతూ వచ్చి.. కణితులుగా మారతాయి. వీరిలో ఇతరత్రా జన్యు సమస్యలూ కనిపిస్తుంటాయి. సాధారణంగా ఇది 3-5 ఏళ్ల పిల్లల్లో కనిపిస్తుంటుంది. ఐదేళ్ల తర్వాత తక్కువ. అలాగని పెద్ద పిల్లలకు రాకూడదనేమీ లేదు. విల్మ్స్ ట్యూమర్ గలవారి పొట్ట మీద తాకితే చేతికి గడ్డ మాదిరిగా తగులుతుంటుంది. కడుపు భాగం ఉబ్బొచ్చు. నొప్పి కూడా ఉండొచ్చు. జ్వరం, మూత్రంలో రక్తం పడటం, రక్తహీనత, అధిక రక్తపోటు వంటి లక్షణాలూ కనిపించొచ్చు. చికిత్స: విల్మ్స్ కణితి ప్రమాదకరమైంది. దీన్ని శస్త్రచికిత్స చేసి తొలగించాల్సి ఉంటుంది. తర్వాత కీమో, రేడియేషన్ చికిత్సలు ఇస్తారు. సాధారణంగా సమస్య ఒక కిడ్నీకే వస్తుంటుంది కాబట్టి దాన్ని తొలగించినా రెండోది బాగానే పనిచేస్తుంది. కాకపోతే సత్వర చికిత్స అవసరం. తొలిదశలోనే చికిత్స చేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది. ఆలస్యమైనకొద్దీ కణితులు పెరుగుతాయి. ఊపిరితిత్తులు, ఎముకల వంటి ఇతర భాగాలకు విస్తరిస్తాయి. ఇది ప్రాణాపాయానికి దారితీయొచ్చు.

**పెద్దవారిలో- మామూలు, తీవ్రం..** పెద్దవారిలో తిత్తులు, కణితులు రెండూ ఏర్పడొచ్చు. వీటిల్లో కొన్ని మామూలువైతే.. కొన్ని క్యాన్సర్లతో ముడిపడి ఉంటాయి.

**మామూలు తిత్తులు..** పెద్దవయసులో తరచూ కనిపించేవే సమస్య. వయసు పెరిగే కొద్దీ ఈ తిత్తులు తలెత్తుతుంటాయి. యాభై ఏళ్లు దాటినవారిలో నూటికి 50 మందిలో వీటిని చూస్తుంటాం. గుండ్రంగా లేదా కోడిగుడ్డు ఆకారంలో ఉండే ఇవి హానికరమైనవి కావు. వీటికి క్యాన్సర్‌తో సంబంధం లేదు. కానీ కిడ్నీల్లో తిత్తులు అనగానే చాలామంది బెంబేలెత్తుతుంటారు. వీటి గురించి భయపడాల్సిన పనిలేదు. కిడ్నీలు దెబ్బతినటం గానీ క్యాన్సర్‌గా మారటం గానీ ఉండదు. సాధారణంగా ఇవి చాలా చిన్నగా.. 2-3 సెంటీమీటర్ల సైజులోనే ఉంటాయి. చాలావరకు ఇతరత్రా సమస్యలకు స్కాన్ చేస్తున్నప్పుడు బయటపడు తుంటాయి. మరీ పెద్దగా.. 7-8 సెంటీమీటర్లు పెరిగితే తిత్తుల మీది పొర సాగి స్వల్పంగా నొప్పి పుట్టొచ్చు.

**చికిత్స:** తిత్తులను అల్ట్రాసౌండ్ స్కాన్‌తో నిర్ధరించొచ్చు. బోస్నియాక్ గ్రేడ్ విధానంలో తిత్తులను వర్గీకరిస్తారు. 1, 2 దశ తిత్తుల్లో క్యాన్సర్ ఉండే అవకాశం లేదు. ఏదైనా అనుమానం వస్తే సీటీ స్కాన్ చేయాల్సి ఉంటుంది. ఇందులోనూ మామూలు తిత్తే అని తేలితే.. చిన్నగా ఉంటే చికిత్స అవసరం లేదు. అలా వదిలేసినా ఏమీ కావు. తిత్తులతో నొప్పి, అసౌకర్యం కలుగుతుంటే స్క్లీరోథెరపీ చేస్తారు. ఇందులో అల్ట్రాసౌండ్ పరీక్షతో చూస్తూ.. పొడవైన సూదిని చర్మం మీది నుంచి తిత్తిలోకి గుచ్చుతారు. దానిలోని ద్రవాన్ని తొలగించి, ఆల్కహాల్ ద్రావణాన్ని నింపుతారు. ఈ ద్రావణం తిత్తి లోపలి భాగం గట్టిపడేలా చేస్తుంది. తిత్తి మరీ పెద్దగా ఉంటే ల్యాప్రోస్కోపీ శస్త్రచికిత్స అవసరమవుతుంది. ఇందులో తిత్తిలోని ద్రవాన్ని తీసేసి, దాని పొరను కాల్చటం లేదా తొలగించటం చేస్తారు. సంక్లిష్ట తిత్తిగా బయటపడితే క్యాన్సరేమోనని అనుమానించాలి. తిత్తి పొర మందంగా, అస్తవ్యస్తంగా ఉంటే, లోపల రక్తస్రావ లక్షణాలు కనిపిస్తే క్యాన్సర్‌గానే పరిగణించి తొలగించాల్సి ఉంటుంది.

**మామూలు కణితులు..** కిడ్నీలో కణితులన్నీ క్యాన్సర్ కాకపోవచ్చు. కొన్ని మామూలువీ ఉండొచ్చు. ఇవి ప్రాణాపాయం కలిగించవు. ఇతర భాగాలకు విస్తరించవు. ఇలాంటి కణితుల్లో ఒకటి ఆంకోసైటోమా. చాలావరకు సీటీ స్కాన్‌లోనే ఇది క్యాన్సర్ అవునో, కాదో తెలుస్తుంది. అయితే కణితిని తొలగించిన తర్వాత బయాప్సీ చేస్తేనే కచ్చితంగా బయటపడుతుంది. సాధారణంగా కిడ్నీ కణితులకు సూదితో గుచ్చి, నమూనా తీసే (బయాప్సీ) పరీక్ష చేయరు. ఎందుకంటే కణితికి సూదిని గుచ్చితే రక్తస్రావం కావొచ్చు. అక్కడి నుంచి వేరే చోట్లకు వ్యాపించొచ్చు. అందుకే కణితినో, కిడ్నీనో తొలగించాకే బయాప్సీ పరీక్ష చేస్తారు.

**చికిత్స:** ఆంకో సైటోమా కూడా క్యాన్సర్ మాదిరిగానే కనిపిస్తుంది. శస్త్రచికిత్స కూడా అలాగే చేస్తారు. బయాప్సీలో క్యాన్సర్ లేనట్టు తేలితే భయపడాల్సిన పనిలేదు. దీనికోసం తరచూ డాక్టర్‌ను సంప్రదించాల్సిన అవసరమూ ఉండదు.

**కొవ్వు కణితులు..** ఇవీ మామూలు కణితులే. వీటిని యాంజియామయాలైపోమా (ఏఎంఎల్) అంటారు. ఆడవారిలో ఎక్కువ. వీటిల్లో కొవ్వు నిండి ఉంటుంది. చిన్న చిన్న కణితులను సీటీ స్కాన్‌తోనే నిర్ధరించొచ్చు. ఇందులో కొవ్వు నల్లగా కనిపిస్తుంది.

**చికిత్స:** కణితులు చిన్నగా ఉంటే చికిత్స అవసరం లేదు. ఇవి నెమ్మదిగా పెరుగుతూ వస్తుంటాయి. కాబట్టి తరచూ స్కాన్ చేస్తూ.. సైజు పెరుగుతుందేమో గమనించుకోవాల్సి ఉంటుంది. బాగా పెద్దగా అయితే పగిలిపోయే ప్రమాదముంది. రక్తస్రావమై నొప్పి పుడుతుంది. ఇలాంటివారికి శస్త్రచికిత్స చేసి అక్కడి వరకు తొలగిస్తే సరిపోతుంది. కోత పెట్టి గానీ ల్యాప్రోస్కోపిక్, రోబోటిక్ పద్ధతిలో గానీ శస్త్రచికిత్స చేయొచ్చు.

**కిడ్నీ ట్యూమర్..** ఇది తరచూ చూసే సమస్య. దీన్ని రీనల్ సెల్ కార్సినోమా అంటారు. ఇది కిడ్నీల్లోని గొట్టాల్లో తలెత్తుతుంది. డీఎన్ఏ మార్పుల మూలంగా కణాలు తామరతంపరగా పెరిగి, గడ్డ మాదిరిగా తయారవుతుంది. చాలావరకు ఒక కిడ్నీలోనే కణితిని చూస్తుంటాం. అయితే వీహెచ్ఎల్ జన్యువు గలవారికి రెండు కిడ్నీల్లోనూ ఏర్పడొచ్చు. ఒకే సమయంలో రెండింటిలో మొదలవ్వచ్చు. లేదా ఒక కిడ్నీలో మొదలైన కొన్నేళ్ల తర్వాత మరో కిడ్నీలో తలెత్తొచ్చు. కిడ్నీ కణితులను ఒకప్పుడు బాగా పెద్దగా.. 8-10 సెంటీమీటర్ల సైజు పెరిగేంతవరకూ గుర్తించటం సాధ్యమయ్యేది కాదు. ఇప్పుడు ఇతరత్రా ఆరోగ్య పరీక్షల్లో భాగంగా చేసే అల్ట్రాసౌండ్ పరీక్షల మూలంగా చిన్నగా.. ఒకట్రెండు సెంటీమీటర్ల సైజులో ఉన్నప్పుడే గుర్తించటం సాధ్యమవుతోంది. కణితులు చిన్నగా ఉన్నప్పుడు (స్మాల్ రీనల్ మాసెస్) పైకి ఎలాంటి లక్షణాలూ ఉండవు. మరీ పెద్దగా అయితే నొప్పి, మూత్రంలో రక్తం పడటం వంటివి కనిపిస్తాయి. చేత్తో తాకితే పొట్ట మీద గడ్డ మాదిరిగానూ తగలొచ్చు. అల్ట్రాసౌండ్ స్కాన్‌తో దీని ఆనవాళ్లను గుర్తించొచ్చు. అనుమానం వస్తే సీటీ స్కాన్ చేయాల్సి ఉంటుంది. ఇందులో కణితి రకం, సైజు వంటివన్నీ తెలుస్తాయి.

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
RNI APTEL / 2018/76380
సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక



# పిఠాపురం వైఎస్సార్సీపీ టిక్కెట్ రేసులో అనుబాబు

**పెండెంకు టిక్కెట్ లేదని తేలడంతో గీతతో పాటు బుర్రా అనుబాబు టిక్కెట్ కోసం విశ్వ ప్రయత్నాలు**

**పిఠాపురం :** వైఎస్ఆర్సీపీ అధినాయకత్వం సొంత సర్వే ద్వారా పిఠాపురం సీటు సిట్టింగ్ ఎమ్మెల్యే పెండెం దొరబాబుకు ఇవ్వకుండా పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత కాకినాడ





ఎంపి వంగా గీతా విశ్వనాథ్ కు టిక్కెట్ ఇస్తారనే ప్రకటనలతో... గతంలో పిఠాపురం టిక్కెట్ ఆశించి భంగపడిన ప్రస్తుత జిల్లా జడ్పీ వైస్ చైర్మన్, ఆదర్శ ఇంజనీరింగ్ కళాశాల అధినేత, పూర్వీకుల నుంచి రాజకీయ చరిత్ర నేపథ్యం వున్నటువంటి బుర్రా అనుబాబు టిక్కెట్ రేసులో ముందు వరుసలో వున్నట్లు పార్టీ నాయకులు చెబుతున్నారు. రైతుల పట్ల అవగాహన కలిగిన వ్యక్తిగా, స్థానికంగా అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తిగా బుర్రా వారి కుటుంబానికీ అపారమైన రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తిగా, విద్యావేత్తగా అన్ని అర్హతలు కలిగి ఉన్న బుర్రా అనుబాబుకు టిక్కెట్ ఇస్తే గెలుపు ఖాయమని నియోజక వర్గ ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. వైఎస్ఆర్ పార్టీలో కీలక నేతగా వున్నటువంటి అనుబాబు టిక్కెట్ ఇస్తే గెలుపు సాధిస్తారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం పిఠాపురం సీటు వంగా గీతా విశ్వనాథ్ వర్సెస్ బుర్రా అనుబాబు ఇద్దరిలో తేలనుందని పార్టీ శ్రేణులు లెక్కలు వేస్తున్నారు. పిఠాపురం సీటు ఎవరిని వరిస్తుందో మరో రెండు రోజుల్లో తేలనుంది.

## రాజ్యాధికారం సాధించడం ద్వారా అభివృద్ధి సాధ్యం

**బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పరంజ్యోతి**


**పిఠాపురం :** రాజ్యాధికారం సాధించడం ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పరంజ్యోతి అన్నారు. స్థానిక ఉప్పాడ సెంటర్ వద్ద



మంగళవారం బహుజన సమాజ్ పార్టీ యొక్క ఆశయాలను ఆదర్శంగా వివరించడానికి సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ప్రజలకు తమ పార్టీ యొక్క ఆదర్శాలను,ఆశయాలను తమ మాటల్లో క్లుప్తంగా వివరించారు. జిల్లా జనరల్ సెక్రటరీ ఖండవల్లి లోవరాజు మాట్లాడుతూ బహుజనులకు అధికారం రావడంతో మాత్రమే అభివృద్ధి సాధ్యపడుతుందని, నిరుద్యోగులు ఉద్యోగాలు అడుగుతుంటే వాళ్లకి పెన్షన్ ఇస్తారని కొన్ని పార్టీలు అంటున్నాయని, కొందరేమో రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యో గతను అసలు పట్టించుకోవడంలేదని, తమ పిల్లలకు కావాల్సింది ఉద్యోగాలని, వచ్చే ఎన్నికలలో తమ పార్టీ అభ్యర్థులు ప్రతి నియోజకవర్గంలోని నిలబడతారని ప్రజల వారం దరికీ ఓట్లు వేసి అధికారంలోకి తీసుకువచ్చి తమను ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్య క్రమంలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు కండవల్లి రాజు, దడాల అజిత్, యేసు రత్నం, మణికుమార్, నూకరాజు, నాగ వెంకటశివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## దేశ రాజధాని న్యూ ఢిల్లీలో నూతన తెలంగాణ భవన్ నిర్మిస్తాం..

**హైదరాబాద్ :** తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా దేశ రాజధాని న్యూ ఢిల్లీలో నూతన తెలంగాణ భవన్ నిర్మిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. న్యూ ఢిల్లీలోని




తెలంగాణ భవన్, ఆంధ్రప్రదేశ్ భవన్ రెండు రాష్ట్రాల మధ్య ఉన్న ఉమ్మడి ఆస్తుల విభజనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. న్యూ ఢిల్లీ లోని తన నివాసంలో ఈ అంశంపై తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, భవన్ ఓఎస్డీ సంజయ్ జాజుతో ఈరోజు ఆయన సమీక్ష నిర్వహించారు. భవన్ మొత్తం విస్తీర్ణం ఎంత? అందులో ఉన్న భవనాలు, వాటి స్థితి, అందులో తెలంగాణ వాటా వివరాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడిగా 19.781 ఎకరాల భూమి ఉందని అధికారులు తెలిపారు. ఇందులో ఉమ్మడి భవన్ పరిధిలోని 8.781 ఎకరాల్లో శబరి బ్లాక్, అంతర్గత రోడ్లు, గోదావరి బ్లాక్, 3.359 ఎకరాల్లో ఓల్డ్ నర్సింగ్ హాస్టల్, 7.641 ఎకరాల్లో పటౌడి హౌస్ ఉన్నాయని అధికారులు తెలిపారు. తెలంగాణ వాటా కింద ఎంత భూమి వస్తుందని సీఎం ప్రశ్నించారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం మన రాష్ట్రం తెలంగాణకు 8.245 ఎకరాల భూమి వస్తుందని, ఏపీకి 11.536 ఎకరాలు (41.68:58.32 నిష్పత్తి లో) వెళుతుందని అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ప్రస్తుత భవనాల స్థితి, అధికారులు, సిబ్బంది నివాస గృహాల స్థితిపై సీఎం ఆరా తీశారు. మూడు, నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించినవి కావడంతో చాలా వరకు శిథిలావస్థకు చేరాయని, మరమ్మతులు చేయిస్తున్నామని రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తెలిపారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా నూతన భవనం నిర్మించుకుందామని ఈ సందర్భంగా సీఎం అన్నారు. అంతకు ముందు రెండు రాష్ట్రాల మధ్య ఉన్న ఆస్తుల విభజనపై దృష్టి సారించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుతం భవన్ మ్యాప్ ను పరిశీలించారు. ఆస్తుల విభజనపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.

## కొత్తగా 142 కరోనా కేసులు..

**కర్ణాటకలో ఒకరు మృతి**

**న్యూఢిల్లీ :** దేశంలో మళ్లీ కరోనా కేసులు కలకలం సృష్టిస్తున్నాయి. కొత్తగా 142 కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.. యాక్టివ్ కేసుల సంఖ్య 1,970కి చేరింది. కర్ణాటకలో ఒకరు మృతి చెందారు. నిన్న కేరళలో ఐదుగురు,




యూపీలో ఒకరు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీంతో కరోనా మృతుల సంఖ్య ఏడుకు చేరింది. కరోనా కారణంగా ఇప్పటి వరకు 5,33,318 మంది మరణించినట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. కరోనా నుంచి 4.44 కోట్ల మంది రికవరీ కాగా, రికవరీ రేటు 98.81 శాతంగా ఉంది.. ఒక్క కేరళలోనే తాజాగా 115 కేసులు నమోదు అయ్యాయని, మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 1,749కి చేరిందని ఆరోగ్య శాఖ తెలిపింది. కేరళ పొరుగు రాష్ట్రం కర్ణాటకలో 10 కేసులు నమోదు కాగా, ఒకరు మరణించారు. దేశంలో సోమవారం కొత్తగా 260 కేసులు నమోదు అయినట్లు పేర్కొన్నారు..

# వైసీపీ పాలనలోనే బీసీ,ఎస్సీ,ఎస్టీ , మైనారిటీలకు మేలు

**ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు**

**మండపేట :** ఈ నెల 22 న మండపేట లో బీసీ సామాజిక సాధికారిక బస్సు యాత్ర... వైసీపీ పాలనలోనే బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల లకు మేలు చేకూరిందని మండపేట నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట విజయలక్ష్మి నగర్ లోని వైసీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 22 శుక్రవారం మండపేటలో బీసీ సామాజిక సాధికారిక బస్సుయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభను విజయవంతం చేయాలని వైసిపి శ్రేణులను కోరారు.దేశానికే ఆదర్శంగా నిలిచేలా సీఎం వైఎస్ జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. నేరుగా రూ. 2 లక్షల 38 వేల కోట్లను పేద బడుగు బలహీన వర్గాల కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో లబ్ది జమ చేశారన్నారు. పారదర్శకంగా పథకాలు అమలు చేశారన్నారు. అర్హత ఉంటే ఇంటి వద్దకే 'సంక్షేమం' చేరుతోందని తెలిపారు. జగనన్న విజయ యాత్రను ఎవరూ ఆపలేరన్నారు. ఈనెల 22 శుక్రవారం 4 గంటలకు



మండపేట కలవపువ్వు సెంటర్ లో బీసీ సామాజిక సాధికారిక బస్సు యాత్రలో భాగంగా బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటలకు పెద్ద కాలువ వద్ద ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుంచి యాత్ర మండపేట మెయిన్ రోడ్ లో ప్రవేశిస్తుందన్నారు. అనంతరంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి శ్రేణులు నియోజకవర్గంలోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వైసీపీ రైతు విభాగం రాష్ట్ర కన్వీనర్, మునిసిపల్ కో అప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ, రాష్ట్ర వైసీపీ కార్యదర్శి దూలం వెంకన్న బాబు, టౌన్ వైసీపీ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు,ఎంపిపి ఉండమట్ల వాసు, జెడ్ పి టిసి కూరుపుడి భవాని రాంబాబు, కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్, కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్ వైసిపి నాయకులు తుపాకుల ప్రసన్న కుమార్, వైసిపి రూరల్ కన్వీనర్ పిల్లా వీరబాబు,పోతుల రాంబాబు, తిరుశుల శ్రీనివాస్, మండపేట, రాయవరం, కపిలేశ్వరపురం మండలలా బీసీ, ఎస్ సి నాయకులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ కి అభినందనలు తెలిపిన తంగెళ్ళ

**పిఠాపురం :** తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర కోసం పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తంగెళ్ళ ఉదయ్



శ్రీనివాస్ మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గంలో నిర్వహించిన లోకేష్ పాదయాత్రకు విశేషమైన స్పందన రావడంతో పాటుగా ఇరు పార్టీల శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని లోకేష్ తో కలిసి నడుస్తూ నియోజకవర్గంలో పలు సమస్యలపై స్పందించడం జరిగిందన్నారు. పాదయాత్రలో లోకేష్ జనసేన పార్టీ శ్రేణులకు సముచితమైన స్థానం కల్పించారనని, ఉత్తేజంతో జనసైనికులు మూడు రోజులు పాదయాత్రలో పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగిందన్నారు. ఇరు పార్టీలు కలిసి పనిచేసి ఈ రాక్షస వైసిపి పాలనను తరిమికొట్టాలని దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కొరకు నిర్వహించిన యువగళం పాదయాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకున్న లోకేష్ కి అభినందనలు తెలుపుతున్నానని పత్రికా ప్రకటనలో తెలిపారు.

## యోగా పోటీలలో విజేతలకు ఘన స్వాగతం


**పిఠాపురం :** జాతీయ యోగా కోచ్ సత్యప్రియ శిక్షణలో ఈ నెల 16వ తేదీ ఉత్తరప్రదేశ్ ఢిల్లీలోని ఘజియాబాద్ లో జరిగిన ప్రపంచ కప్ యోగా ఫైనల్ పోటీలలో పాయకరావుపేట హైస్కూల్ సోషల్ టీచర్ పి.విజయలక్ష్మి (గోల్డ్ మెడల్), పిఠాపురం



పట్టణంకు చెందిన వనం వెంకట సత్య రామకృష్ణ (సిల్వర్ మెడల్), కాడా పవిత్ర (సిల్వర్ మెడల్), వనం సాయి స్నిగ్ధ (కాంస్య పతకం), సత్య శ్రావణి (కాంస్య పతకం), మీనాక్షి (కాంస్య పతకం) గెలుపొంది సోమవారం ఉదయం పిఠాపురం విచ్చేసిన విజేతలకు పట్టణ ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. స్థానిక రైల్వే స్టేషన్ నుంచి ఉప్పాడ బస్టాండ్ వరకు విజేతలను ర్యాలీగా తీసుకువచ్చారు. తొలుత రైల్వే స్టేషన్లో విజేతలకు స్వాగతం పలికి, దుస్సాలువ కప్పి పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా యోగా కోచ్ సత్యప్రియ మాట్లాడుతూ తమ సంస్థలో తర్ఫీదు పొంది పతకాలు సాధించినందుకు తనకి చాలా సంతోషంగా ఉందని, 2024 జనవరిలో ఇండోనేషియాలో జరిగే యోగా పోటీలకు పిఠాపురం తరపున ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్, జై గణేష్ ఆలయ ఛైర్మన్ ముమ్మిడి శ్రీను, జనసేన నాయకులు చెల్లుబోయిన సతీష్, పట్టణ ప్రముఖులు మాగాపు గొల్లబాబు, పిఠాపురం శ్రీ సత్యా యోగా అకాడమి డైరెక్టర్ వనం వీరబాబు, వైస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు బొజ్జా దొరబాబు, వైస్సార్సీపీ జిల్లా కోఆర్డినేటర్ మార్ని్డి రంగబాబు, కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ బాలిపల్లి రాంబాబు, సూర్యరాయ విధ్యానంద గ్రంథాలయ కార్యదర్శి కొండేపూడి శంకరరావు మరియు జిల్లా విద్యా అధికారులు, ఉపాధ్యాయులు ప్రపంచ యోగా కప్ విజేతలకు మరియు కోచ్ కు అభినందనలు తెలిపారు.

## ఈవీఎం అవగాహన కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

**బొబ్బిలి :** బొబ్బిలి శాసనసభ సభ్యులు శంబంగి వెంకట చిన అప్పలనాయుడు నాయుడు, బొబ్బిలి తహాసిల్దార్ కార్యాలయంలో గల ఈవీఎం ప్రదర్శన కేంద్రాన్ని సందర్శించారు.ఈ



సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ,ఎన్నికల సందర్భంగా ఉపయోగించే ఈవీఎంలపై ఓటర్లకు సరైన అవగాహన మరియు వాటి ఉపయోగితా తెలియజేయుటకు ఇటువంటి కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని,ప్రతి ఓటరు ఈ డెమో కేంద్రం ద్వారా ఓటు ఎలా వెయ్యాలి అని తెలుసుకొని,తమ ఓటును సక్రమంగా సద్వినియోగం చేసుకోవచ్చని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి రెవెన్యూ డివిజనల్ అధికారిణి కుమారి ఏ సాయి శ్రీ,తహసిల్దార్ డోల రాజేశ్వరరావు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


## తెలంగాణలో 20 మంది ఐపీఎస్‌ల బదిలీ

**హైదరాబాద్ :** తెలంగాణ డీజీపీగా రవిగుప్తా కొనసాగింపు.. రోడ్‌సేఫ్టీ అథారిటీ ఛైర్మన్‌గా అంజనీకుమార్.. ఏసీబీ డీజీగా సీవీ ఆనంద్.. రైల్వే డీజీగా మహేష్ భగవత్.. సీఐడీ చీఫ్‌గా శిఖాగోయల్.. జైళ్లశాఖ డీజీగా సౌమ్యామిశ్రా.. ఎస్ఐబీ చీఫ్‌గా సుమతి.. సీఐడీ డీఐజీగా రమేష్‌నాయుడు.. సెంట్రల్‌జోన్ డీసీపీగా శరత్‌చంద్ర.. కార్ హెడ్‌క్వార్టర్స్ జాయింట్ సీపీగా సత్యనారాయణ.. అప్పా డైరెక్టర్‌గా అభిలాష్.. మల్టీ జోన్ ఐజీగా తరుణ్‌జోషి.. ప్రొబేషన్ ఎక్సైజ్ డైరెక్టర్‌గా కమలాసన్ రెడ్డి.. హోంగార్డ్స్ ఐజీగా స్టీఫెన్ రవీంద్ర.. పోలీస్ హౌసింగ్ బోర్డ్ ఎండీగా రాజీవ్ రతన్.. టీఎస్‌పీఎస్సీ డీజీగా అనిల్ కుమార్.. ఏసీబీ డైరెక్టర్‌గా ఏఆర్ శ్రీనివాస్.. ఐజీ పర్సనల్‌గా చంద్రశేఖర్ రెడ్డి.. పోలీస్ హౌసింగ్ బోర్డ్ అడిషనల్ డైరెక్టర్‌గా ఎం.రమేష్.. ఎం.శ్రీనివాసులును డీజీపీ ఆఫీస్‌కి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు..

## తెలంగాణలో 5 కరోనా పాజిటివ్ కేసులు..

**కొత్త వేరియంట్‌పై అప్రమత్తమైన గాంధీ ఆస్పత్రి**

**హైదరాబాద్ :** కరోనా కొత్త వేరియంట్ కేసులతో తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. కరోనా చికిత్సలకు నోడల్ కేంద్రంగా ఉన్న గాంధీ ఆస్పత్రి సిబ్బంది కూడా అప్రమత్తమై.. కొవిడ్ కేసుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎప్పుడు రోగులు వచ్చినా




చికిత్సలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు తెలిపారు.. సాధారణ రోగుల కోసం 30 పడకలు, గర్భిణుల కోసం మరో 20 ప్రత్యేకంగా కేటాయించినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు మన వద్ద అలాంటి కేసులు బయటపడలేదని చెప్పారు.. ఈ వేరియంట్‌లో జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి లక్షణాలు ఉంటాయి. కొంతమందిలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తనున్నాయి. కేసులు పెరిగితే మళ్లీ టెస్టులు చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు..

# ఆటో వాలా జీవనోపాధికి మహాశక్తి గండి

**యూనియన్ ల ఆందోళన**

**మండపేట :** ఎన్నికల హామీల్లో భాగంగా ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం తమ మెడ కు ఉరి గా మారుతుందని ఆటో యూనియన్ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో మండపేట లో ఆటో యూనియన్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దూళి జయరాజు మాట్లాడుతూ మహాశక్తి పథకం ద్వారా ఏపీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు దానిపై పునరాలోచన చేయాలని సూచించారు. ఏడిద రోడ్డులోని బస్ కాంప్లెక్స్ ఆవరణలో మంగళవారం డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నియోజక వర్గ ఆటో యూనియన్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కోన సత్యనారాయణ, ఎమ్మెస్పీ నాయకుడు జయరాజుతో పాటు జనసేన నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఏపీలో భవిష్యత్తులో జరగబోయే ఇబ్బందులపై ఆటో యూనియన్ నాయకులు, ఆటో కార్మికులు చర్చించారు. తెలంగాణలో ఉచిత బస్సు ప్రయాణం వల్ల అక్కడ ఆటో వాలాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తు చేసుకున్నారు. ఇదే సమస్య ఇక్కడ ఉత్పన్నమయ్యే ప్రమాదం వుందని వాపోయారు. దీనికి ప్రత్యామ్నాయ మార్గం చూపించడానికి తమకు అండగా నిలవాలని రాజకీయ నాయకులను కోరారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి ఆటో కార్మికుల పొట్ట కొట్టి రోడ్డున పడేసిందని



మండిపడ్డారు. అదేవిధంగా కర్ణాటక రాష్ట్రంలో కూడా మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టి అక్కడ ఉచిత బస్సు సౌకర్యం కల్పించారన్నారు. అదే పథకాన్ని ఇప్పుడు ఏపీలోని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మహాశక్తి పథకంగా మార్చి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి హామీ ఇచ్చారన్నారు. ఈ పథకం ఏపీలో అమలయితే తెలంగాణ మాదిరిగా ఏపీ ఆటో కార్మిక కుటుంబాలు రోడ్డున పడి బిక్షమెత్తుకోవాలని ఆరోపించారు. మహాశక్తి పథకం ప్రకటించిన టీడీపీ అధినేత బాబుపై ధ్వజమెత్తారు. ఆయా రాజకీయ పార్టీలు ఓట్ల లబ్ధి కోసం ప్రకటించే ఎన్నికల మేనిఫెస్టోలోని పథకాలను ఓసారి సమీక్షించుకోవాలని హితవు పలికారు. ఏదైనా పథకం ప్రవేశపెట్టేముందు ఆయా రంగాలపై ఎటువంటి ప్రభావం పడుతుందో కూడా ఆలోచన చేసుకుంటే మంచిదన్నారు. ఇప్పుడు మహాశక్తి పథకం ద్వారా ప్రకటించిన ఉచిత బస్సు సౌకర్యం వల్ల ఏపీలోని ఆటో కార్మికులకు పెను ముప్పు పొంచి ఉందన్నారు. ఆటో రంగంపై ఆధారపడి రాష్ట్రంలో సుమారు 50 లక్షల కుటుంబాలు ఉన్నాయన్నారు. ఒక్కో కుటుంబం నుంచి ఇద్దరు చొప్పున చూసుకున్న రాష్ట్రంలో కోటి ఓట్లు ఆటో కార్మికులవేనని గుర్తు చేశారు. చంద్రబాబు ప్రకటించిన ఉచిత బస్సు సౌకర్యం పథకం వల్ల ఏపీ ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. దీనివల్ల కోటి మంది ఆటో కార్మిక కుటుంబాల పరిస్థితి అగమ్య గోచరంగా మారనుందని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని మరోసారి సమీక్షించి ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ మార్గం చూపించాలని డిమాండ్ చేశారు. వారం రోజులు గడువు ఇస్తున్నామని లేని పక్షంలో రాష్ట్రంలోని ఆటో యూనియన్లు అన్నీ ఏకమై రోడ్ ఎక్కాల్సి వస్తుందని అల్టిమేటం ఇచ్చారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ తలరాతనైన మార్చే సత్తా ఆటో కార్మికులకు ఉందని హెచ్చరించారు. ఈ విషయాన్ని గమనించి వారం లోగా బాబు తమకు అనుకూలంగా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు సరకుల అబ్బులు, నాయకులు వీరమల్లు శ్రీనివాస్, సరాకుల అబ్బులు, పైడిమల్ల సతీష్, ఆటో యూనియన్ నాయకులు కందుల శ్రీనివాస్, సవరపు చంద్రయ్య, వేమగిరి మోషే, ఎస్ డి సంధాని, నాయకులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
సీమకిరణం
RNI APTEL / 2018/76380
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా



# అంగన్వాడి వర్కర్ల సమస్యలపై నిరాసన

**కొవ్వూరు డిసెంబర్ 19సీమకిరణం :** అంగన్వాడీ వర్కర్ల సమస్యలపై ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని అంగన్వాడీ వర్కర్లు మోకాళ్ళు పై నిలబడి విజ్ఞప్తి చేస్తున్నారు కొవ్వూరు ఆర్డీఓ కార్యాలయం వద్ద చేపట్టిన నిరాహార దీక్ష శిబిరం వద్ద అంగన్వాడీ వర్కర్ల సమ్మె మంగళవారం నాడు ఆరవ రోజుకు చేరుకుంది. అనంతరం వారు మాట్లాడుతూ చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తూ ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వెన్నుముకగా ఉన్న అంగన్వాడీ వ్యవస్థను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు.



## రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి వర్కర్ల

# సమస్యలను పరిష్కరించాలి

**శ్రీశైలం ప్రాజెక్టు డిసెంబర్ 19సీమకిరణం :** 8వ రోజు నిరవధిక ర్ సమ్మెలో నిరాహార దీక్ష శిబిరం కాడ నుంచి ర్యాలీగా డాక్టర్ అంబేద్కర్ సెంటర్. నందు మానవహారాన్ని ఏర్పాటుచేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రమణమ్మ కాశమ్మలు వినతి పత్రం ఇవ్వడం జరిగింది అంబేద్కర్ సెంటర్ నందు మానవహారాన్ని. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి వినతిపత్రం ఇచ్చి సెంటర్లో కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు. ఐ ఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు. వై ఆశీర్వాదం. AITUC ఓబులయ్య మాట్లాడుతూ ఎనిమిది రోజులుగా సమ్మెలో ఉన్న ప్రభుత్వం ఇంతవరకు సమస్యలు పరిష్కరించకుండా అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టడం చాలా బాధాకరమని దీనికి తగిన మూల్యం చెల్లించక తప్పదని చెప్పారు. ఎన్ని రోజులైనా పట్టు విడవకుండా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు అందరూ ఒకే అందరు ఒకే మాటపై ఉండి కలిసి పోరాడాలన్నారు. అంగన్వాడి కార్యకర్తలు అందరూ పట్టు విడవకుండా రాష్ట్ర కమిటీ..ఇచ్చిన పిలుపుమేరకు కలిసి ఉండాలని జిల్లా నాయకురాలు హరిత అన్నారు. ప్రభుత్వం మాపై ఎన్ని రకాల ఒత్తిడిలు తీసుకొచ్చిన భయపడేది లేదని సమస్యలు పరిష్కరించేతవరకు కలిసి పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో. అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు బసవేశ్వరి. వై నాగమ్మ. శోభారాణి లక్ష్మి.దేవమ్మ.మల్లీశ్వరి. విజయలక్ష్మి. దేవి. లక్ష్మీదేవి రవణమ్మ, నాగమణి.మరియమ్మ, రాజమ్మ,శ్యామలమ్మ, పద్మావతి అచ్చమ్మ, అంగన్వాడి టీచర్లు, భారీగా.పాల్గొన్నారు.







# నేమానికి నిమ్మరాజు శుభాభినందనలు

**విజయవాడ డిసెంబర్ 19 సీమకిరణం :** రాష్ట్ర ప్రభుత్వ 'పబ్లిక్ పాలసీ' సలహాదారుగా సీనియర్ జర్నలిస్టు నేమాని భాస్కరరావు నియమితులయ్యారు. ఈ నెలాఖరులో పదవీ బాధ్యతలు చేపట్టనున్నారని ఆంధ్రభూమి దినపత్రికలో నేమానితో కలిసి పనిచేసిన సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు తెలిపారు. గతంలో ఇదే పదవిని ప్రముఖ సంపాదకులు కే రామచంద్ర మూర్తి నిర్వహించారు. మూడు దశాబ్దాలకు పైగా జర్నలిజంలో... వివిధ మీడియాల్లో వివిధ హోదాల్లో పనిచేసిన నేమాని రాకతో రాష్ట్రంలోని జర్నలిస్టులకు తగు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు నిమ్మరాజు తెలిపారు. ఈ సందర్భంగా నేమానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.



# శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలం(దేవస్థానం),డిసెంబర్ 19సీమకిరణం :** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) మంగళవారం రోజు వి. యస్.




యస్. మూర్తి ద్విభాష్యం మరియు వారి బృందం, మేడ్చల్ వారిచే కర్ణాటక సంగీతం కార్యక్రమము ఏర్పాటు చేయబడింది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ కర్ణాటక సంగీతం కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమములో వాతాపి గణపతిం, సాంబశివాయనవే. నిర్వాణషట్కం, చంద్రశేఖరాష్టకం, శంభోమహాదేవ, శివం భజే భవంభజే, నమశ్శివాయ నటేశ్వరాయ, నాగేంద్రహారాయ తదితర కీర్తనలను వి.ఎస్.ఎన్ మూర్తి ద్విభాష్య, కె. రామతరుణ్, రామఅరుణ్, వేటుకూరి వెంకట సౌఖ్య వేమరాజు, అక్షర తదితరులు ఆలాపించనున్నారు.అలాగే ఈ కార్యక్రమానికి మృదంగ సహకారాన్ని కె. జగన్మోహిని అందించనున్నారు.ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయి.

# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం

**శ్రీశైలం(దేవస్థానం)డిసెంబర్ 19సీమకిరణం** లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారం రోజు ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) నిర్వహించ బడుతున్నాయి.కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగి పోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశంశాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేయబడ్డాయి.సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె,నెయ్యి, కొబ్బరినీళ్లు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పళ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

# జగనన్న ప్రభుత్వానికి మా మద్దతు

## : కౌన్సిలర్ గోరకాటి పురుషోత్తం రెడ్డి

**ధర్మవరం డిసెంబర్ 19 సీమకిరణం** ధర్మవరం పట్టణం 24వ వార్డు సుందరయ్య నగర్ సచివాలయం మంగళవారం నాడు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వార్డ్ కౌన్సిలర్ గోరకాటి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ.. గత తెలుగుదేశం ప్రభుత్వానికి వైఎస్సార్సీపీ నాలుగున్నర ఏళ్లలో పరిపాలనా సంస్కరణలు, వినూత్న కార్యక్రమాల ద్వారా దేశమంతా ప్రశంసించేలా మన రాష్ట్రం సాధించిన పురోభివృద్ధిని అందరికీ క్షుణ్ణంగా తెలియుజెప్పేలా అలాగే గత తెలుగుదేశం ప్రభుత్వానికి వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని చాటి చెప్పేందుకు గౌరవ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమానికి రూపకల్పన చేశారని తెలిపారు. జగనన్న పాలనలో జరిగిన మంచిని ప్రజలకు చెప్పేందుకు.. 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన విషయాన్ని మేనిఫెస్టో చూపిస్తూ వివరించి, మళ్లీ జగనన్నని సీఎంగా చేసుకోవాలని చెప్పే అద్భుతమైన కార్యక్రమమే వై ఏపీ నీడ్స్ జగన్ పేర్కొన్నారు. 2019లో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఒక భగవద్గీత లాగా ఒక కురాన్ లాగా ఒక బైబిల్ లాగా భావించి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత మన జగన్ మోహన్ రెడ్డి అదేవిధంగా దేశంలో ఎక్కడ లేని విధంగా సచివాలయం వ్యవస్థ, వాలంటీర్ ద్వారా నేరుగా లబ్దిదారులు




ఖాతాలోకి జమ చేయడం జరుగుతుంది. అదే విధంగా ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఏ విధంగా అభివృద్ధి చేశారు ప్రజలకు వివరించడం జరిగింది. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా ఉన్న చంద్రబాబు నాయుడు నాడు ఇవ్వలేని భవిష్యత్తు గ్యారెంటీ ఇప్పుడు ఎలా ఇస్తారు అని ప్రశ్నించారు. మాట ఇచ్చి మోసం చేయడమే చంద్రబాబు గ్యారెంటీ అని ఎద్దేవా చేశారు. అదేవిధంగా వార్డు సంక్షేమ మరియు అభివృద్ధి డిజిటల్ బోర్డును ఆవిష్కరించడం జరిగింది. వైఎస్ఆర్సిపి జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మీ , సచివాలయల కన్వీనర్ చందమూరి నారాయణ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్ గోరకాటి పురుషోత్తం రెడ్డి, చాంద్ బాషా, కోటి రెడ్డి బాలిరెడ్డి చేనేత జిల్లా అధ్యక్షులు జింకా కంబగిరి, కత్తి పెద్దన్న, కుమార్ స్వామి, రాయపాటి రామకృష్ణ, చెలిమి పెద్దన్న, మేడపురం వెంకటేష్, సుభాన్ బాషా, పెద్దిరెడ్డి శీనా సచివాలయం కన్వీనర్లు, వైసిపి కార్యకర్తలు, నాయకులు వార్డ్ ప్రజలు తదితరులు. పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు

# యుటిఎఫ్ పూర్తి మద్దతు

### 5000 రూపాయలు ఆర్థిక సహాయం...జేసీ

**ధర్మవరం డిసెంబర్ 19 సీమకిరణం** ధర్మవరం రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు ఈనెల 20వ తేదీ నుంచి సమ్మెకు వారి సమస్యలపై సన్నద్ధం కావడం జరిగింది. ఇందులో భాగంగా ధర్మవరం మండలంలో మండలంలో 50 మంది సమగ్ర శిక్ష ఉద్యోగులు కూడా సమ్మెలో పాల్గొననున్నారు. ఈ సమ్మెకు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సెట్టిపిజయ చంద్రారెడ్డి పూర్తి మద్దతును తెలుపుతూ, యుటిఎఫ్ తరపున 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని సమ్మె నిర్వహణకు గాను నగదును అందజేశారు. అనంతరం సమగ్ర శిక్ష ఉద్యోగుల వారు యుటిఎఫ్ వారికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం జయ చంద్రారెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. విద్యాపరంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరంతరం శ్రమిస్తూ విజయవంతం చేయుటలో కీలకపాత్ర వహించడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఆంజనేయులు, రామకృష్ణనాయక్, పట్టణ అధ్యక్షులు జె. హరికృష్ణ, సమగ్ర శిక్ష ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మేడారం సమ్మక్క సారలమ్మ లను

# దర్శించుకుంటున్న భక్తులు

**ములుగుడిసెంబర్ 19సీమకిరణం** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం. కోట్లాది భక్తులు సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు ఇప్పటి నుండే తరలివస్తు న్నారు.జాతరకు తెలంగాణ నుంచే కాకుండా ఏపీ, ఛత్తీస్‌ఘఢ్, ఒడిషా, మహారాష్ట్ర, కర్నాటక, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తులు తరలివస్తున్నారు. జాతర జరిగే నాలుగు రోజుల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది.దీంతో కొందరు భక్తులు రెండు నెలల ముందుగానే మేడారం వెళ్లి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు.ఈ సంఖ్య కూడా లక్షల్లోనే ఉండడం గమనార్హం.మేడారం జాతర ఈసారి ఫిబ్రవరి 21 నుంచి ప్రారంభం కానున్నప్పటికీ%ా% ఇప్పటికే ప్రభుత్వం జాతర ఏర్పాట్లను చేస్తోంది. జాతర ముందు రోజుల నుంచి ఆర్టీసీ కూడా ప్రత్యేక బస్సులను నడుపనుంది. అయితే ఇప్పటికే మేడా రానికి తరలివస్తున్న భక్తుల కోసం బస్సులను నడుపు తున్నట్లు వరంగల్ ఆర్టీసీ ఆర్ఎం శ్రీలత ఇప్పటికే ప్రకటించారు.భక్తుల సౌకర్యార్థం ఈనెల 17 నుంచి స్పెషల్ బస్సులను ప్రారంభించారు. ప్రతీ బుధ, ఆదివారం సెలవు దినాల్లో హన్మకొండ బస్టాండ్ నుంచి ప్రతీ 45 నిమిషాలకు ఒక బస్సును అందుబాటు లో ఉంచారు.భక్తుల రద్దీని బట్టి మరిన్ని బస్సులు పెంచనున్నారు. ఇదిలా ఉంటే జాతర ఏర్పాట్లకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.75 కోట్లు విడుదల చేసింది. ఇందులో గ్రామీణ నీటి సరఫరా విభాగానికి రూ.14.74 కోట్లు, ఐటీడీఏ ఇంజినీరింగ్ విభాగానికి రూ.8.28కోట్లు, పోలీస్ శాఖకు రూ.10.50 కోట్లు, రోడ్లు భవనాల శాఖకు రూ.2.80 కోట్లు.. ఇలా వివిధ శాఖలకు నిధులు కేటాయించారు.కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఈసారి జాతర ఏర్పాట్లు, నిర్వహణలో తమ మార్క్ ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటు న్నారు.



## పాడే మోసిన బయ్యారం సింగిల్ విండో చైర్మన్

# మూల మధుకర్ రెడ్డి

**మహబూబాబాద్ ప్రత్యేక ప్రతినిధి డిసెంబర్ 19 సీమకిరణం:** మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం, పెద్ద తండ గ్రామపంచాయతీలో ఈరోజు మాజీ మంత్రి వర్యులు సత్యవతి రాథోడ్ సోదరుడు గుగులోత్ కిషన్ నాయక్ ఉదయం గుండె పోటు రావడంతో మహబూబాబాద్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మరణించారు.అంతిమ యాత్రలో పాడే మోసిన కురవి జడ్పీటీసీ బండి వెంకటరెడ్డి, బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి. గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీటిని అందిస్తాం

### ఆర్డబ్ల్యూఎస్ డీఇ మల్లికార్జునయ్య

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 19 సీమకిరణం** ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకొని స్వచ్ఛ మైన తాగునీటిని అందజేస్తామని ఆర్డబ్ల్యూఎస్ డీఇ మల్లికార్జునయ్య పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బెల్దోన గ్రామంలో ఎస్ ఎస్ ట్యాంక్ వాటర్ ఫిల్టర్, అదేవిధంగా గ్రామంలో రోడ్డు పక్కన ఉన్న వాటర్ ట్యాంకు నీటిని డిఇ మల్లికార్జున పరిశీలించారు.ఈ నెల సర్వసభ్య సమావేశంలో బెల్దోన గ్రామ సర్పంచ్ కరివేముల సావిత్రి కలుషితమైన నీటిని తీసుకు వచ్చి ఈ నీటిని ప్రజలు ఎలా తాగుతారు అని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నీ ప్రశ్నించారు.కలుషిత నీటిపై సూర్య వెలుగు లో వచ్చిన కథనానికి ఆర్డబ్ల్యూఎస్ డిఈ వాటర్ శాంపిల్ తీసుకొని ల్యాబ్ కు పంపినట్లు తెలిపారు.ల్యాబ్ శాంపిల్ తర్వాత లోపం ఎక్కడ ఉందో తెలుసుకొని స్వచ్ఛమైన త్రాగునీటిని బెల్లోన గ్రామ వాసులకు పంపిణీ చేస్తామన్నారు. స్థానిక అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ కలిసిత నీరు ప్రజలకు పంపిణీ చేయకుండా తగుజాగ్రతలు తీసుకోవాలి అన్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా మండలంలోని అన్ని గ్రామాలకు స్వచ్ఛమైన నీటిని పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మనోహర్ పాల్గొన్నారు.





# పాపం విద్యార్థినిలు పట్ల జాలి లేదా..!

**ధర్మవరం డిసెంబర్ 19 సీమకిరణం** ధర్మవరం పట్టణం కాలేజ్ సర్కిల్ లో గల ప్రభుత్వ బాలికల పాఠశాలో విద్యార్థినిలు పట్ల అమర్యాదగా ప్రవర్తించిన పాఠశాల హెచ్ఎం. విద్యార్థినిలు పల్లెటూరు నుంచి వస్తారు. సకాలంలో బస్సులు దొరకవు కొందరు ఆటో లో మరికొందరు నడుచుకుంటూ వస్తారు.. అటువంటి వారిని ఆలస్యం గా వచ్చారని కసురు కోవడం ఏమిటి.. గంట సేపు వారిని నిలబెట్టడం ఏమిటి ధర్మవరం బాలికొన్నత పాఠశాల విద్యారిని ల గోడు వినేదేవ్వరు ఈ హెడ్ మాస్టర్ పై ఎమ్. ఇ. ఓ. తగిన చర్యలు గైకొనాలి. ఈ విషయం పై ఎమ్మెల్యే కేతిరెడ్డి తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థినిలు కోరారు.

# కంటే కూతుర్నే కనాలి!!

**మణుగూరు డిసెంబర్ 19సీమకిరణం** అనారోగ్యంతో మరణించిన తండ్రికి కూతుళ్లు తలకొరివి పెట్టారు. ఆ నలుగురు గా మారిన కుమార్తెలు అంతిమ సంస్కారంలో అన్ని తామై కర్మకాండలు నిర్వ హించారు.మణుగూరు మండలం రాజుపేటలో సోమవారం సాయంత్రం ఈ విషాద ఘటన చోటు చేసు కుంది.'కంటే కూతుర్నే కనాలిరా.. మనసుంటే మగాడిగా పెంచాలిరా..' అనే పాటకు నిలువెత్తు నిదర్శనం ఈ దృశ్యాలు. అల్లారుముద్దుగా పెంచిన తండ్రి ఆకాల మరణం మనసును మెలిపెడుతున్న మొక్కవోని ధైర్యంతో అంతి మ సంస్కారంలో అన్ని తామై ఆ నలుగురుగా మారారు. మణుగూరు మండలం గాంధీ బొమ్మ సెంటర్ లో నరసింహారావు,గోపమ్మ దంపతులు నివాస ముండ గా, నరసింహారావు సింగ రేణి



విశ్రాంత ఉద్యోగి, వీరికి ఒక కుమారుడు, ఐదుగురు కుమార్తెలు,తనకు ఉన్నం తలో ఆరు గురు పిల్లలని ఉన్నత చదువులు చదివించాడు నరసింహరావు,కొడుకు రెండు సంవత్సరాల క్రితం ఈతకు వెళ్లి గోదావరిలో పడి చనిపోయాడు. అప్పటి నుండి ఆ ఇంటికి అన్ని తామే అయి ఆ కుతుర్లే అమ్మానాన్నలను చూసు కుంటున్నారు. నరసింహారావు నిన్న తెల్ల వారు జామున గుండె నొప్పి తో బాధపడుతుండగా, కుటుంబ సభ్యులు హాస్పట ల్‌కి తరలించారు.చికిత్స అందించడానికి ఏర్పాట్లు చేస్తున్న క్రమం లోనే నరసింహరావు మృతి చెందాడు. ఇంట్లో మగ వాళ్ళు ఎవరు లేకపోయే సరికి అన్ని తామై తమ తండ్రీ చివరి కార్యక్రమాలు నిర్వహించారు.అయిదుగురు కూతుళ్లు. తండ్రి చివరి అంకంలో పెద్ద కూతురు తలకొరివి పెట్టగా మిగిలిన నలుగురు కూతుళ్లు పాడే మోస్తూ కన్నీరు మున్నీరుగా విలపించారు.

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెల సంఘం డైరెక్టర్ హనుమ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన

## తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ

**ఆదోని డిసెంబర్ 19సీమకిరణం** నియోజకవర్గం లోని చిన్న పెండేకల్ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెల సంఘం జిల్లా డైరెక్టర్ హనుమ



రెడ్డిని స్థానికంగా అతని నివాసంలో మర్యాదపూర్వకంగా ఆదోని తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గం నందు తెలుగుదేశం పార్టీ జెండా ఎగరయాలని తన వంతు సహకారం కావాలని గుడిసె ఆది కృష్ణమ్మ అనిమిరెడ్డి నివాసంలో కోరినారు. ఈ కార్యక్రమంలో ఆదోని మండలం మాజీ ఎంపీపీ మురళీకృష్ణ, వడ్డేమాన్ గోపాల్, ఆదోని పట్టణం ముస్లిమ్స్ మైనార్టీ నాయకుడు సాదిక్ వలి, రాఘవేంద్ర రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, కురువ పరమేష్, వీరేష్ స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గురుత్వ సేవలో 59 సంవత్సరాలు పూర్తి

కెథడ్రల్ లో ఘనంగా వసంతోత్సవ వేడుకలు

**కడప సిటి డిసెంబర్ 19 సీమకిరణం :** కడప, చిత్తూరు జిల్లాలకు చెందిన కథోళిక విచారణ గురువు లు, సేవా సంస్థల ఆద్వర్యంలో మంగళవారం మరియాపురం కెథడ్రల్ చర్చి లో అపోస్తులిక పాలన అధికారి బిషప్ రెవ డా గాలి బాలి 59 వసంతాల



వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిషప్ గాలి బాలి మాట్లాడుతూ దేవుడు నిర్దేశించిన స్థలాలలో, ఆయనను గూర్చిన సందేశాన్ని సకల జాతి జనులకు వివరించు టకు తనను సాధనం గా వినియో గించుకున్నారని తెలిపారు ఇందులో గుంటూరుకు చెందిన రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ అధికార ప్రతినిధి డాక్టర్ పోలే ముత్యం, వైసిపి అధ్యాపకుల రాష్ట్ర ప్రతినిధి మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆంధ్ర క్రైస్తవ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కనపాల జోసెఫ్ ముఖ్య అతిథులుగాహాజరైమాట్లాడారుసాధారణంగా మనిషి పరిపూర్ణ ఆరోగ్యం జీవితం 70 సంవత్సరాలు మాత్రమేనని అలాంటిది బిషప్ గాలి బాలి క్రీస్తు నందు గురుత్వ జీవితమే 60 సంవత్సరాలు గడపడం పలువురు ఆద్యాత్మిక గురువులకు ఆదర్శ మన్నారు ఫాదర్ సంబటూరు సురేష్ మాట్లాడుతూ కడప చిత్తూరు జిల్లాలలోని బద్వేల్, పోరుమామిళ్ల, కలసపాడు, మైదుకూరు, ప్రొద్దుటూ రు ప్రాంతాలలో ఆధ్యాత్మిక విద్య నిర్మాణాలను చేపట్టారని ఆయన వివరించారు. అనంతరం బిషప్ కు గౌరవ సన్మానం చేశారు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన గురువులు మఠకన్యలు పెద్దలు వివిధ సంఘాల ప్రతినిధులు శాలువా పూలమాలలు పుష్ప గుచ్చాలు ఇచ్చి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఇందులో బాగంగా ఎం పి ఎస్ ఎస్ ఎస్ డైరెక్టర్ ఫాదర్ బాలరాజు ఆధ్వర్యంలో తన కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహిం చారు అనంతరం అందరికీ ప్రేమ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో కథిడ్రల్ విచారణ గురువు ఫాదర్ బిరుసు రాజా ఎంపీ ఎస్ ఎస్ ఎస్ డైరెక్టర్ ఫాదర్ తలారి బాలరాజు, మేత్రాసన కోశాధికారి పెండ్లికట్ల దేవదాస్, కడప డీన్ ఎండి ప్రసాద్ రావు మేత్రాసన విద్య డైరెక్టర్ ఫాదర్ సుధాకర్, పాస్టరల్ సెంటర్ డైరెక్టర్ ఏసు వరప్రసాద్, ఫాదర్ విజయ రావు, విల్సన్, లూర్దు రాజు, విజయబాబు, తిరుపతి, చిత్తూరు గురువులు సగిలి ప్రకాష్, గడికోట మనోహర్, ఆరోగ్యమాత, క్రీస్తు జ్యోతి, జె యం జై, నిర్మల కాన్వెంట్ కు సంబం ధించిన అమ్మ గార్లు ఉపదేశులు, చర్చి పెద్దలు శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపకులు మండలం ప్రసాద్, జ్యోతి జార్జి, పెద్ద సంఖ్యలో విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం లో పేద మహిళకు

## నిత్యావసర సరుకుల పంపిణీ

**కావలి డిసెంబర్ 19 సీమకిరణం** పరుసరి నిర్మల అనే పేద మహిళ కష్టాలు తెలుసుకొన్న జనసేన నాయకులు కావలి జనసేన ఇంఛార్జి అళహరి సుధాకర్ ఆదేశాల



మేరకు వారి సహకారముతో ఆ కుటుంబానికి నిత్యావసర సరుకులు మంగళవారం వితరణ చేశారు. ఈ సందర్భాంగా రూరల్ అధ్యక్షుడు గుడిపల్లి వెంకయ్య మాట్లాడుతూ..



కావలి రూరల్ మండలం, రామచంద్రాపురం గ్రామములో గత కొంతకాలంగా ఒక మహిళ భర్త చనిపోయి కంటిచూపు మందగించి, 3 వ తరగతి చదివే ఒక చిన్న పాపతో ప్రభుత్వ పథకాలు ఒక్కటి కూడా రాకుండా అనేక ఇబ్బందులు పడుతుంది అని తెలుసుకొని నాకు, మా ఇంఛార్జి దృష్టికి మా జన సైనికుడు మల్లి తీసుకు రాగా వెంటనే అళహరి సుధాకర్ స్పందించి వీరికి నిత్యావసర సరుకులు అందించమని కోరగా మేము వారి కుటుంబానికి అండించడము జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వము ఎన్నో పథకాలు ప్రజలు అందిస్తున్నాము అని చెప్పుకుంటూ గడప గడపకు తిరిగారు అని వారికి ఈ దీనస్తితిలో కళ్ళు కనిపించక భర్త లేని, చిన్న పాపతో అష్టకష్టాలు పడుతుంటే ఒక్కటంటే ఒక్క పథకము వితంతు పి%శీ%క్షన్ కానీ, అమ్మవడి కానీ ఎలాంటి ఒక్క ప్రభుత్వ పథకము ఇవ్వకుండా ఏమి చేస్తుంది అని ఎమ్మెల్యే ని మీడియా పరంగా నిలదీశారు. తక్షణము ఈ మహిళకు ప్రభుత్వ పరంగా రావలసిన అన్ని పథకాలు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో జనసేన నాయకులు మల్లి, కృష్ణయ్య, శ్రీను, సుధీర్, ఆలా శ్రీనాథ పాల్గొన్నారు.

# మాట పొదుపు.. నోరు అదుపు

### జనసేన నేత పంతం నానాజీపై వైసిపి నేత జడ్పిటిసి కిట్టు ఫైర్

**కాకినాడ రూరల్ డిసెంబర్ 19 సీమకిరణం** మాది స్కాములు చేసిన కుటుంబం కాదు మా ఎమ్మెల్యే కన్నబాబును కురసాల అంటూ పదేపదే విస్మరించడం తగదు నాకు జడ్పిటిసి గా వచ్చిన మెజారిటీ ఓట్లు కూడా మీకు రాలేదు వలస వచ్చిన గోనె సంచుల కార్యకర్తని గ్రామ కమిటీ అధ్యక్షుడిగా నియమించడం సిగ్గు సిగ్గు పాత్రికేయసమావేశంలో నూరుకుర్తి రామకృష్ణ వెల్లడి మాట పొదుపు నోరు అదుపు చేసుకోవాలని కాకినాడ రూరల్ వైసీపీ మండల అధ్యక్షుడు మరియు జడ్పిటిసి నూరుకుర్తి రామకృష్ణ అనే కిట్టు,జనసేన నేత పంతం నానాజీపై ఫైర్ అయ్యారు. స్థానిక వలస పాకల గ్రామం నురుకుర్తి కిట్టు తన నివాసం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో కిట్టు మాట్లాడుతూ నిన్న జనసేన నాయకులు పంతం నానాజీ రాత్రివేళ మా గ్రామంలో పర్యటించి నాపై లేనిపోని అభియోగాలు చేశారని నేను పట్టాలకి ఒక్కొక్కరి దగ్గర 60 వేల రూపాయలు తీసుకున్నానని అని నాపై అభియోగం చేయడం, అలాగే మా గ్రామంలో పారిశుధ్యం కుంటుపడిందని డ్రైన్లు రోడ్లు సరి లేవు అని నానాజీ చెప్పడం చాలా విడ్డూరంగా ఉంది అని అన్నారు. మా ఎమ్మెల్యే కురసాల కన్నబాబును వారి కుటుంబ సభ్యులను పదేపదే కురసాల కురసాల అంటూ సంబోధించడం పదేపదే గుర్తు చేసుకోవడం నిద్దట్లో కూడా కలవరించడం మానుకోవాలని హితవు పలికారు. జనంలోకి జనసేన అని తిరుగుతున్న మీకు మా గ్రామం నుండి



పట్టుమని పదిమంది కార్యకర్తలు కూడా రాకపోవడం మీ నాయకత్వానికి మాయని మచ్చ అన్నారు. మా అక్క నురుకుర్తి దుర్గా లక్ష్మి, వలస పాకల గ్రామానికి సర్పంచిగా, ఆ తండ్రి వీరాంజనేయులు భూస్వామిగా ధనిక కుటుంబమని, మీలా మేము స్కాములు చేయలేదని మీరు గతంలో కాకినాడలో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చెందారని నేను జడ్పిటిసిగా వచ్చిన మెజారిటీ ఓట్లు కూడా మీకు రాలేదని బట్టి మీ స్థాయి ఏంటో తెలుసుకోవాలని గుర్తు చేశారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి గతంలో మీ కుటుంబం పేకాట ఆడితేనే గాని ఇంట్లో పొయ్యి వెలిగేది కాదని అంటే తిరిగి మీరు ఏమి చేశారని,కనీసం వలస పాకల గ్రామ జనసేన అధ్యక్షుడిగా స్థానికుడికి నియమించుకోలేని దౌర్భాగ్యం పరిస్థితి మీది అని ఎక్కడనుండో మా గ్రామానికి వలస వచ్చిన గోనె సంచుల అమ్ముకునే వ్యక్తితో మీరు బ్యానర్లు ఫ్లెక్సీలు కట్టించుకోవడం సిగ్గు సిగ్గు అన్నారు. నన్ను పిల్లవాడిగా చూడడం తప్పు లేదని కానీ నేను చేసిన అభివృద్ధి చూస్తే ఏ స్థాయిలో ఉందో మా గ్రామానికి అర్థమవుతుందని చురకలు అంటించారు. ఇకపై ఏ వ్యక్తి నైనా దూషించేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మార్కెట్ డైరెక్టర్ ధూళిపూడి రెడ్డి నాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు గుత్తుల కృష్ణంరాజు, పొన్నాడ విశాఖ కుమార్, కేత శ్రీనివాసరావు, దంగేటి వెంకట్, గంగాడి రమణ, కేసు పోయిన విష్ణు, కాకరపల్లి సత్యనారాయణ, పాలిక గోవిందు, లోవరాజు , మేడిశెట్టి నాగేశ్వరరావు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని

## 23న ప్రభుత్వ కార్యాలయాలకు తాళాలు

24 గంటలు రోడ్లు దిబ్బంధం..అఖిలపక్ష నేతలు వెల్లడి

**తుగ్గలి డిసెంబర్19 సీమకిరణం** తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ ఈనెల 23వ తేదీన మండల కేంద్రమైన తుగ్గలి లో ఉండే అన్ని ప్రభుత్వ




కార్యాలయాలకు తాళాలు వేసి మంత్రాలయం – బెంగళూరు, గుంతకల్ – తుగ్గలి రహదారులను 24 గంటలు దిబ్బంధం చేస్తున్నట్లు అఖిలపక్ష నాయకులు మంగళ వారం వెల్లడించారు. ఈ సందర్భంగా తుగ్గలి తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు నబి రసూల్,టిడిపి మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు,సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్,సిపిఎం మండల కార్యదర్శి శ్రీ రాములు,బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మణస్వామి లు మాట్లాడుతూ తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ గత నెల నుండి అనేక ఆందోళన కార్యక్ర మాలు చేపట్టిన ప్రభుత్వం స్పందించలేదన్నారు. అందువల్ల ఈనెల 23వ తేదీన మండల కేంద్రమైన తుగ్గలి లోనే అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు తాళాలు వేసి,రోడ్లపై వంట వార్పు చేసి, 24 గంటలు రోడ్లు దిబ్బంధం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రతి రైతు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## కౌలు రైతులకు పంట రుణాలు అందిస్తాం

చైర్మన్ అట్లా గోపాల్ రెడ్డి

**తుగ్గలి డిసెంబర్19 సీమకిరణం** మండలంలోని మారెళ్ళ అశోక వ్యవసాయ పరపతి సహకార సంఘం లో కౌలు రైతులకు పంట రుణాలు పంపిణీ చేస్తామని చైర్మన్ అట్లా



గోపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని కౌలుకు సాగు చేసే రైతులు రెవెన్యూ అధికారులు జారీ చేసిన కౌలు పత్రంతో పంట రుణం కోసం దరఖాస్తు చేసుకుంటే అలాంటి రైతులకు తమ పంట రుణాలు అందివ్వడం జరుగుతుం దన్నారు. అందువల్ల ఈ అవకాశాన్ని కౌలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే రుణాలు పొందిన రైతులందరూ తిరిగి సకాలంలో చెల్లించి మరి కొంతమంది రైతుల అభివృద్ధికి సహకరించాలని కోరారు. అలాగే కేవైసీ సమర్పించాలని రైతు ఖాతాలో రూ 300 నగదు ఉండాలని లేకపోతే సభ్యత్వం రద్దు అవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ మనోహర్ నాయుడు, సిబ్బంది మధు,చాందు,కాసిం, డైరెక్టర్లు మధు రెడ్డి,తిమ్మప్ప రైతులు పాల్గొన్నారు.

మీ ఇంట్లో మేలు జరిగి ఉంటే జగనన్నను

## మరోసారి ఆదరించండి

వైసిపి యువనేత ప్రదీప్ రెడ్డి ,పురుషోత్తం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి

**పెద్దకడుబూరు డిసెంబర్ 19సీమకిరణం** కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడబూరు మండలం స్థానిక హెచ్ మురువణి గ్రామంలో రాజకీయ పార్టీలకు అతీతంగా



సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని వైఎస్ఆర్సిపి యువనేత ప్రదీప్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని హెచ్ మురవాణిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ప్రతి గడపకు తిరుగుతూ సంక్షేమ పథకాలు గురించి, వాటి లబ్ది గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే తమ దృష్టికి తీసుకొని రావాలని, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని వైసీపీ యువనేత ప్రదీప్ రెడ్డి ఆదేశించారు. అనంతరం గ్రామ సచివాలయం –1లో సచివాలయ సిబ్బందితో ప్రదీప్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. గ్రామంలో అర్హులైన పేదలందరికీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జానకమ్మ, దేవదానం, గజేంద్ర రెడ్డి, సర్పంచ్ రామాంజనేయులు, రఘురాం,ఎమ్మార్వో వీరేందర్ గౌడ్, ఏవో వరప్రసాద్, ఏఈ మల్లయ్య,సాయికుమార్, ముక్కరప్ప, ఆర్లప్ప తదితరులు పాల్గొన్నారు.

దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ మరియు దేవరపల్లి జై కిసాన్ వృద్ధాశ్రమం ద్వారా

## వృద్ధురాలికి భూస్థాపన కార్యక్రమం

**కొవ్వూరు/దేవరపల్లి డిసెంబర్ 19సీమకిరణం :** దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ మరియు దేవరపల్లి జై కిసాన్ వృద్ధాశ్రమం ద్వారా వృద్ధురాలికి భూస్థాపన కార్యక్రమం ప్రక్కిలంక



గ్రామానికి చెందిన నల్లజర్ల రాఘవ అమ్మ ని దేవరపల్లి జై కిసాన్ వృద్ధాశ్రమంలో చేర్పించడం జరిగింది, ఆనారోగ్య కారణముగ రాఘవ అమ్మ చనిపోయారు. రాఘవ అమ్మ కి సంబంధించిన డబ్బులు 11,000 రూపాయలు మరియు వస్తువులను ఏ.యస్.ఓ జోడాల వెంకటేశ్వరరావు ,ఆదరణ సేవా సంస్థ సురేష్, సిరి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ భాను ఆధ్వర్యంలో దేవరపల్లి జై కిసాన్ ఆశ్రమం నడిపిస్తున్న డి . బీమరాజుకి అందించడం జరిగింది. రాఘవ అమ్మ భూస్థాపన కార్యక్రమం లో దేవరపల్లి జై కిసాన్ ఆశ్రమం వ్యవస్థాపకులు డి . బీమరాజు, వారి కుమారుడు వరుణ్, దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ప్రత్తిపాటి అబెడ్నెగో పాల్గొన్నారు.

# అంగన్వాడీ లకు అండగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు

### డిమాండ్లు పరిష్కారం కోసం కృషి చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు

**కావలి డిసెంబర్ 19 సీమకిరణం** గత ఎనిమిది రోజులుగా అంగన్వాడి కార్యకర్తలు తమ డిమాండ్ల పరిష్కారం కోసం చేస్తున్నటువంటి నిరసన కార్యక్రమానికి మంగళవారం ఎమ్మార్పీఎస్ మరియు మహాజన సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో వారికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ కావలి పట్టణ అధ్యక్షులు మంద మహేష్, పట్టణ నాయకులు మంద రసూల్ మాదిగ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ ఎం ఎస్ పి జిల్లా గౌరవ అధ్యక్షులు చేవూరు కిరణ్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి ఏసు పోగు జయరాజు ,ఎం ఎస్ పి జిల్లా ప్రచార కార్యదర్శి. గ్యార జానకి మహిళా విభాగం జిల్లా కన్వీనర్ తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీల న్యాయమైన కోర్కెలను తీర్చాలని లేనిపక్షంలో రాబోయేటటు వంటి ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి తగిన గుణపాఠం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే మహా జననేత మందకృష్ణ మాదిగ ఈ సమాజంలోని వృద్ధులు వితంతువులకు వికలాంగుల కొరకు చేసినటువంటి ఉద్యమాల ఫలితంగా నే వారికి పెన్షన్లు పెంపు ఏ ఇతర రాష్ట్రాల్లో లేకుండా తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లోని






అమలవుతున్నాయని ఆయన పోరాట ఫలితంగానే ఈరోజు సకల జనులకు ఆరోగ్యశ్రీ వర్తిస్తుందని తెలియజేశారు. అంగన్వాడి కార్యకర్తల డిమాండ్లు ఈ విధంగా ఉన్నాయి. కనీస వేతన చట్టం ప్రకారం అంగన్వాడీలకు 26 వేల రూపాయలు జీతం పెంచాలి. గ్రాడ్యుటి ఇవ్వాలి. ఉద్యోగం క్రమబద్ధీకరణ చెయ్యాలని,ప్రభుత్వం వారికి సొంత నివాస గృహాలు కట్టించాలి కోరారు. ఆయా మరియు వర్కర్లకు మేటర్నిటీ లీవ్ ఇవ్వాలి అని అన్నారు. వైద్య ఆరోగ్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలి అని ఎమ్మార్పీఎస్ మరియు ఎమ్మెస్పీ నాయకులు డిమాండ్ చేస్తూ భవిష్యత్తులో జరగబోయేటటువంటి అంగన్వాడీల ఎటువంటి పోరాటానికైనా తాము అండగా ఉంటామని తమ నేత మందకృష్ణ మాదిగ దృష్టికి తీసుకువెళ్తామని హామీఇచ్చారు. రాష్ట్రస్థాయిలో ఈ ఉద్యమానికి అండగా ఉంటామని వారికి భరోసా కల్పించారు.

సీమకిరణం SEEMAKIRANAM TELUGU DAILY జాతీయ తెలుగు దినపత్రిక RNI APTEL / 2018/76380
బుధవారం 20 డిసెంబర్, 2023

# సత్యానందరావు నాయకత్వంలోనే కొనసాగుతా

### దళిత నాయకులు కాకి సూరిబాబు

**ఆత్రేయపురం డిసంబర్19 సీమకిరణం** కొత్తపేట నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ విజయం కోసమే కృషి చేస్తానని, సత్యానందరావు నాయకత్వంలో పని చేస్తానని




ఆత్రేయపురం గ్రామానికి దళిత నాయకులు కాకి సూరిబాబు దంపతులు తెలిపారు. కొన్ని అనివార్య కారణాల చేత వేరే పార్టీలో చేరాల్సి వచ్చినా సత్యానందరావు నాయకత్వం నియోజకవర్గానికి అవసరం కావునా ఈ నిర్ణయం తీసుకున్నానని సూరిబాబు తెలిపారు. రావులపాలెం టీడీపీ కార్యాలయం నందు కాకి సూరిబాబు దంపతులు మర్యాదపూర్వకంగా రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జ్ బండారు సత్యానందరావు ను కలసి సొంత పార్టీ తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతానని, ఏవిధమైన ప్రలోభాలకు లొంగబోమని, తెలుగుదేశంపార్టీ కోసం, సత్యానందరావు గెలుపుకోసం అహర్నిశలు శ్రమిస్తామని సూరిబాబు దంపతులు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ముదునూరి వెంకట్రాజు(గబ్బర్ సింగ్), గుత్తుల పట్టాభిరామారావు, చిలువూరి సతీష్ రాజు, మసాబత్తుల ఆనందరావు,కాసా సాగర్, చవల జగన్నాధం,కోట వెంకటేశ్వరరావు, సాగి నాగచక్రవర్తి పాల్గొన్నారు.

# 44 కార్పొరేటర్ అక్రమ నిర్మాణం సిఫార్సులు ఇచ్చారా..?

### ప్రజా ప్రతినిధులపై బురద జల్లుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు

### నిఘా వర్గాలు దృష్టి పెట్టాలి.. ఏసీబీ దాడులు జరపాలి ప్రజల డిమాండ్

**అక్కయ్యపాలెం డిసెంబర్19సీమకిరణం** జీవీఎంసీ జోన్5 శ్రీనివాసనగర్ 44వ వార్డు సచివాలయం సంఖ్య 244 లో విచ్చలవిడిగా అనాధికారిక నిర్మాణాలు. కార్పొరేటర్





సహకారం ఉందని.టౌన్ ప్లానింగ్ వారు ప్రభుత్వ పరువు తీయడాన్ని ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు..కార్పొరేటర్ తప్పు చేస్తే ప్రభుత్వ ప్రతినిధిగా ప్రభుత్వం తప్పు చేసినట్లు అన్న విషయాన్ని మరచి ప్లానింగ్ అధికారులు ప్రభుత్వానికి అవినీతి మరకలు అంటిస్తున్నారు.ప్రజా ప్రతినిధులు ఇటువంటి అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారన్న మాట ప్రజల్లోకి వెళితే ప్రభుత్వానికి చెడ్డ పేరు రాదా.మరి టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు అలా చెప్పున్నారు.అక్రమ నిర్మాణానికి వెనక కార్పొరేటర్ ఉన్నారన్న విషయం.ప్లానింగ్ అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉంది. శ్రీనివాసనగర్ 44 వ వార్డ్ సచివాలయం సంఖ్య 244 సచివాలయం సెక్రటరీ వెంకటేష్ ఆధ్వర్యంలో అణాధికారిక బహుల అంతస్తుల నిర్మాణం జరిగింది.ఈ జోన్ టిపిఓ, విజయకుమార్, ఏసీబీ, రామకృష్ణ, పర్యవేక్షణలో కొనసాగుతుంది. 1086/2247/బి/జెడ్5/ డి.హెచ్.వై/2023 బిఎ నంబర్తో జి ప్లస్ టు అనుమతుల పసుంది, జి ప్లస్ త్రీ నిర్మాణం కొనసాగించారు.పైగా సెంటర్ స్టేర్ కేసు పెట్టి ఫ్లోర్ కి మూడు యూనిట్లు చొప్పున 11 యూనిట్లు నిర్మాణం పూర్తి చేశారు, రెండు అడుగుల సందులో ఇంత భారీ నిర్మాణం జరిగిన అధికారుల మౌనం వహించడం వెనుక అవినీతి మంతనాలు జరిగాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ అక్రమ నిర్మాణానికి కార్పొరేటర్ సహకరించారని ప్రజాప్రతినిధులపై నింద వేయడం. అధికారులు ఖజానా నింపుకోవడం పై నగర ప్రజలు మండిపడుతున్నారు ఇప్పటికైనా నిఘా వర్గాలు ఇటువంటి అవనీతి నిర్మాణాలపై ఆరాధిసి జగన్ సర్కార్కు నివేదిక ఇవ్వాలని జీవీఎంసీ కమిషనర్ మేయర్ సిసిపి దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆహార కల్తీపై అప్రమత్తంగా ఉండాలి

**కాకినాడ సిటీ డిసెంబర్ 19 సీమకిరణం** : ఇటీవల ఆహార పదార్థాలు కల్తీవి కావడంతో పలువురు దీర్ఘకాలిక రోగాలకు గురవుతున్నందున అప్రమత్తంగా ఉండాలని జిల్లా





వినియోగదారుల సమాఖ్య కార్యదర్శి కొమ్మూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు .సర్పవరం జంక్షన్ లో బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు.డిటర్జెంట్ పొడి, యూరియా తదితర పదార్థాలతో కృత్రిమ పాలును తయారు చేస్తున్నారని అన్నారు .తేనె లో బెల్లం పాకం, టీ పొడిలో రంపపుపొట్టు ,కాఫీ పొడిలో చింతపిక్కల పొడి వంటివి కలుపుతు న్నారని అన్నా రు. దీనివలన గుండె, కాలేయం, మూత్రపిండాలకు అనారోగ్య సమస్యలు వచ్చే అవకా శం ఉందన్నారు. కల్తీ ఆహార పదార్థాలు తక్కువ ధరలో లభిస్తుందడంతో పలువురు వాటి పట్ల ఆకర్షితులై రోగాల బారిన పడుతున్నారని అన్నారు.ఆహార కల్తీ నిరోధక చట్టం 1954 ప్రకారం కనీసం ఆరు నెలలు గరిష్టం గా మూడు సంవత్సరాలు జైలు శిక్ష విధించడంతోపాటు 1000 రూపాయలు జరిమానా విధిస్తారని అన్నారు. కల్తీ ఆహార పదార్థాలను గుర్తిస్తే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రాఘవ రావు, రాజా తదితరులు పాల్గొన్నారు.

### బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీతో

# తెదేపాలో పెరుగుతున్న ఆదరణ

**హొళగుంద డిసెంబర్ 19 సీమకిరణం:** మండలంలో తెదేపా ఆధ్వర్యంలో తెదేపా ఇన్చార్జి కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు చేపడుతున్న బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ప్రజలలో తెలుగుదేశం పార్టీకి మంచి ఆదరణ లభిస్తోందని



ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మండలంలోని హెబ్బటం లింగంపల్లి గ్రామాలలో టిడిపి క్లస్టర్ ఒకటి ఇంచార్జ్ సుధాకర్ నేతృత్వంలో ఆయా గ్రామాలలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజలకు అందించే పథకాలు గురించి తెలియపరచి రిజిస్ట్రేషన్ నమోదు చేసి కరపత్రాలను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జి సవరప్ప హవ్వటం పూజించార్జి మల్లికార్జున లింగంపల్లి నాయకులు హనుమంతు, రాయుడు, శేషన్న, భూతి ఇంచార్జీలు భీమా, రమేష్ తదితర నాయకులు కార్యకర్తలు బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన బాలరాముడి విగ్రహ రథయాత్ర వేడుకలు

**ధర్మవరం డిసెంబర్ 19 సీమకిరణం** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరంలో అయోధ్యలో బాలరాముడి రాతి విగ్రహాన్ని ప్రతిష్టాపిచ్చేందుకు ఆంధ్రప్రదేశ్లోని ఆళ్లగడ్డలో 9.9 అడుగుల ఎత్తు గల రాతి బాల రాముడి విగ్రహాన్ని రాతి విగ్రహంగా తయారు చేయించి, అక్కడ నుంచి ప్రత్యేకమైన వాహనం ద్వారా ఊరేగింపుగా ప్రారంభించారు. తదుపరి జిల్లాలోని మండలాల వ్యాప్తంగా ఆ వాహనం బయలుదేరుతూ మంగళవారం ధర్మవరం పట్టణంలోని ఎర్రగుంట సర్కిల్ నుండి ఆర్టీసీ బస్టాండ్, కళాశాల, కళా జ్యోతి సర్కిల్, ఎన్టీఆర్, గాంధీనగర్, మాధవ నగర్ సర్కిల్ మీదుగా బా లరాముడి విగ్రహ రథయాత్ర వేడుకలు మంగళవారం ప్రారంభమై శివానగర్లోని ఆంజనేయస్వామి దేవాలయం నందు వైభవంగా పూజా కార్యక్రమాలను నిర్వహించామని దానధర్మా ట్రస్ట్ తిరుపతి సభ్యులు జల్లా కార్తీక్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ బాల



రాముడి రాతి విగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్లోని జిల్లాలలో ఊరేగింపుగా చేస్తూ జనవరి 20వ తేదీ లోపల అయోధ్యకు చేరడం ఈ కార్యక్రమం తిరుపతిలోని దానధర్మా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ రథయాత్ర జరుగుతోందని వారు తెలుత ధర్మవరంలోని బాల రాముడి భక్తాదులు ఎర్రగుంటలోని వైయస్సార్ విగ్రహం వద్ద భక్తాదులు ఘనంగా స్వాగతం పలుకుతూ, పూజా కార్యక్రమాలను అక్కడ నిర్వహించమనీ తెలిపారు.తదుపరి ఈ బలరాముని విగ్రహం బత్తలపల్లి ద్వారా అనంతపురం జిల్లాకు చేరుకుంటుందని తెలిపారు. ఈ రథయాత్ర వేడుకల్లో తిరుపతి దానధర్మా ట్రస్ట్ సభ్యులతో పాటు స్థానిక భక్తాదులు డిజైనర్, జూ జారే నాగరాజు, శంకర చంద్రశేఖర్, బీరే శ్రీరాములు, సనత్, చంద్రశేఖర్, కృష్ణమూర్తి, గట్టు నాగరాజు, విశ్వహిందూ పరిషత్తు పులిచెర్ల వేణుగోపాల్ తో పాటు వందల సంఖ్యలో శ్రీరామ భక్తులు పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేశారు.

### అంగన్వాడీల 8వ రోజు

# సమ్మె సందర్భంగా వంటావార్పు

**చిలమత్తూరు డిసెంబర్ 19సీమకిరణం** : మండల కేంద్రంలో అంగన్వాడీల సమ్మె సందర్భంగా వంటావార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు శోభారాణి మాట్లాడుతూ రాష్ట్ర



ప్రభుత్వం అంగనవాడిలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సందర్భంగా తెలం గాణ కన్నా అదనంగా వేతనాలు ఇస్తామన్నారు మినీ వర్కర్లు మెయిన్ వర్కర్లు సెంటర్లను మెయిన్ సెంటర్లుగా అప్గ్రేడ్ చేస్తామన్నారు ఇప్పటికీ నాలుగున్నర సంవత్సరం అయినా మాకు ఇచ్చిన హామీ అమలు చేయకుండా మాతో చర్చించకుండా సచివాలయ ఉద్యోగస్తులతో ఉసిగొలిపి సెంటర్లని తాళాలు పగలగొట్టి మా ఉద్యమాన్ని నీరు గారిచే ప్రయత్నం చేస్తున్నారు గతంలో కూడా అనేక ప్రభుత్వాలు మా మీద గుర్రాలతో తొక్కించి భస్వ వాయువులు ప్రయోగించిన మేం ఆధారం అదరలేదు బెదరలేదు ఇప్పుడు ఈ ప్రభుత్వం అంగన్వాడీల పట్ల నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తోంది తక్షణమే మాకు ఇచ్చిన హామీల అమలు చేయాలని పెండింగ్ డిఏ టిఏలు, కారుణ్య నియామకాలు చేపట్టాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యం కల్పించాలని, మా సమస్యల్ని తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్ కుమార్ సిఐటియు మండల కార్యదర్శి వెంకటేష్ లక్ష్మీనారాయణ రామచంద్ర చందు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ (సి ఐ టీ యు) నాయకులు పద్మావతమ్మ వనజ,జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అహర్నిశలుగా కృషి చేస్తాం

**- దాసరి విజయ్ కుమార్**

**చిన్నగొట్టిగల్లు డిసెంబర్ 19 సూర్యన్యూస్:** జనసేన పార్టీ రాష్ట్ర అధినేత పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపుమేరకు, తెలుగుదేశం పార్టీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని గెలుపు కోసం అహర్నిశలుగా కృషి



చేస్తున్నట్లు బలిజ సంఘం చంద్రగిరి నియోజకవర్గ అ ధ్య క్షులు దాసరి విజయ్ కుమార్ అన్నారు. మంగళ వారం భాకరాపేట స్థానిక విలేకరుల సమావేశంలో బలిజ సంఘం అధ్యక్షుడు దాసరి విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 68% ఉన్న బడుగులు రాజకీయాలనే శాసించే స్థాయిలో ఉన్నను, బీసీలకు మాత్రం రాజ్యాధికారం నేటికీ అందని ద్రాక్షగానే మిగిలిందన్నారు. బీసీలు ఐక్యమత్యంతో కలసి రాజ్యాధికారాన్ని సాధించుకుంటే తప్పా, బడుగులకు రాజకీయ మనుగడ లేదన్నారు. బడుగు బలహీన వర్గాల వారి సంక్షేమం కోసం వారి మానస పుత్రికగా ఆవిర్భవించిన జనసేన పార్టీ టిడిపితో పొత్తు పెట్టుకోవడం చేత బీసీలు మరింతగా రాజకీయ బలాన్ని పొందుకున్నారన్నారు. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ను హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో బిసి సంఘం అధ్యక్షులు దాసరి విజయ్ కుమార్ కలసి పార్టీ కార్యక్రమాలపై ఆరా తీస్తూ చర్చించినట్లు తెలిపారు . పార్టీ క్యాడర్ ను గ్రామ స్థాయి నుంచి పటిష్టం చేయాలన్నారు.జనసేన పార్టీ, టీడీపీ పార్టీ లు పొత్తు లతో కలసి సమన్వయంతో పనిచేసి టీడీపీని గెలిపించాలని కోరినట్లు ఆయన తెలిపారు.పవన్ కళ్యాణ్ ఇచ్చిన ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిని గెలిపించి తమ సత్తా ఏమిటో నిరూపిస్తామన్నారు. అందుకోసం బీసీలు కలసి ఐక్యతతో ఏకతాటిపైకి వచ్చి టిడిపి బలోపేతానికి అహర్నిషలుగా కృషి చేయాలని ఆయన కుల సంఘాలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుర్రంకొండ సిద్దు,, చిట్టి తులసి రామ్, రిటైర్డ్ ఇన్స్పెక్టర్ కృష్ణయ్య రాయల్,నెల్లూరు బాలసుబ్రమణ్యం ఆయన వెంట ఉన్నారు.

### కావలి కాలువ వద్ద 400 క్యూసెక్కుల

# సాగునీటిని విడుదల

### కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి

**కావలి డిసెంబర్ 19 సీమకిరణం** సంఘం బ్యారేజ్ వద్ద గల కావాలి కాలువకు 400 క్యూసెక్కుల నీళ్లను మంగళవారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి విడుదల





అనంతరం ఆయన మాట్లాడుతూ కావలి కాలువ ఆయకట్టు పరిధిలో ప్రతీ ఎకరా పండిస్తాం అని అన్నారు.దేవుడు దయ వలన వర్షాలు పడటం తో సోమశిల డ్యాంకి పలు చెరువులకు నీరు చేరిందని తెలిపారు.సాగునీరు పుష్కలంగా ఉండటం తో డెల్టాతో పాటు నాన్ డెల్టాకు పంటలు పండించుకునే అవకాశం రావడం సంతోషకరంగా ఉందన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో రాష్ట్రం లో సాగు నీటి కొరత లేదని తెలిపారు.చంద్రబాబు నాయుడు ప్రభుత్వం లో కరువు తాండవిస్తుంది ఎమ్మెల్యే మండిపడ్డారు.రైతులు సాగునీటిని వృధా చేయకుండా పంటలు పండించుకోవాలి అని కోరారు. అడిగిన వెంటనే కావలి కాలువకు సాగు నీరు అందించిన మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కి,జిల్లా కలెక్టర్,ఇరిగేషన్ అధికారులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు కావాలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో దగదర్తి ఎంపీపీ ప్రసాద్ నాయుడు, బోగోలు వైఎస్ఆర్సిపి మండల కన్వీర్ మద్దిబోయిన వీర రఘు దగదర్తి మండలం నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

# అనంతపురం జిల్లాలో ఉద్రిక్తత..!

### సాగు నీటి కోసం రోడ్డుపై ఎమ్మెల్యే బైఠాయింపు, అరెస్ట్

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 19 సీమకిరణం:** అనంతపురం జిల్లా గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ (జీబీసీ) లో నీరు లేక పరిసరాల్లో ప్రాంతాల్లోని పంటలు ఎండిపోతున్నాయి. జీబీసీ కింద ప్రతి ఏడాది వేల ఎకరాల్లో రైతులు మిర్చి పంటను సాగు చేస్తున్నారు.హంద్రీనీవా కాలువ



సమీపంలో జీబీసీ ఉన్నా అధికారులు సాగునీటిని విడుదల చేయలేదు. దీంతో మిర్చి పంటలు ఎండి పోతున్నాయి. ఇటీవల రాష్ట్రంలో వర్షాలు కురి సినా కూడా జేబీసీకి సాగు నీటిని విడుదల చేయకపోవడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సాగు నీటిని విడుదల చేయాలని కోరుతున్నారు.వీరికి ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మద్దతు తెలిపారు.హంద్రీనీవా కాలువ సమీపంలో రైతులతో కలిసి రోడ్డుపై బైఠాయించారు.రెండు రోజుల్లో పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.లేకపోతే తమను విడిచిపెట్టాలని,కాలువలో దూకి అయినా ఏ ఒక్క రైతు మిరపపంట ఎండిపోకుండా కాపాడుకుంటామని హెచ్చరించారు. తనను బూతులు తిట్టినా సరే రైతుల పంటలు ఎండిపోకుండా పరిష్కారం చూపాలని పయ్యావుల డిమాండ్ చేశారు. అయితే ఎమ్మెల్యే పయ్యావులను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్కు తరలించారు. రోడ్డుపై నిలిచిపోయిన ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. అయితే పోలీసుల తీరుపై టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశాయి. సాగునీరు అడిగితే తమ ఎమ్మెల్యే పయ్యావులను అరెస్ట్ చేస్తారా అని ప్రశ్నించారు. వైసీపీ నేతలకు తొత్తులుగా పోలీసులు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. మిర్చి పంటలకు సాగునీరు ఇచ్చే వరకూ తమ పోరాటం ఆగదని హెచ్చరించారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని

**భద్రాద్రి కొత్తగూడెం /సుజాత నగర్ డిసెంబర్ 19 సీమకిరణం :** సుజాతనగర్ ప్రాంతాన్ని ఇండస్ట్రియల్ ఐటి హబ్ ఫార్మా కంపెనీలు ప్రభుత్వ సహకారంతో ఏర్పాటుకు కృషి చేస్తానని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతెలిపారు.మంగళవారం మండల కేంద్రంలోని రాఘవపురం రోడ్డులో ది ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొత్తగూడెం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా రైతులు ఆరబోసిన వడ్లను పరిశీలించి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాంకేతికంగా తాను ఎమ్మెల్యేగా ఉన్న ప్రజలందరితో ఎప్పటిలాగే సాధారణంగా ఉంటానని అన్నారు.వడ్ల కొనుగోలు విషయంలో చాలా విషయాలు చర్చించాలని ధాన్యం కొనుగోలు రాష్ట్రం పరిధిలో ఉన్న మద్దతు ధర మాత్రం కేంద్ర ఇవ్వాల్సి ఉంటుందన్నారు.రైతు బంధు పథకం ఉపయోగకరమైన ప్పటికీ వాటిని కొత్త ప్రభుత్వం పెంచుతుందన్నారు ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్లు తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని పాలకవర్గం కూడా దృష్టి సారించాలన్నారు సుజాతనగర్ ప్రాంతాన్ని అన్ని విధంగా అభివృద్ధి చేస్తానని కొత్తగూడెం జిల్లాకే తల మానికగా ఉంటుందని అన్నారు



ముందుగా నూతన ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పి ఎస్ ఎస్ పాలకవర్గం రైతులు సుజాతనగర్ జర్నలిస్టులు శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా డి సి ఓ, ఎన్. వెంకటేశ్వర్లు సొసైటీ డైరెక్టర్ జగన్, ఎమ్మార్వో శిరీష, ఎంపీడీవో వెంకటలక్ష్మి, ఏవో నర్మదా, తెలంగాణ ప్రదేశ్ కమిటీ సభ్యులు నాగ సీతారాములు, ఎంపీటీసీ బత్తుల మానస, పెద్దమల్ల శోభారాణి, మూడు గణేష్, సర్పంచులు శ్రీకా కృష్ణవేణి, బండి రమేష్, సొసైటీ డైరెక్టర్లు అమృతారావు, పోటు వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి భూక్యాదస్రు, సంయుక్త కార్యదర్శి కుమారి హను మంతరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతలపూడి రాజశేఖర్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పొదిలి శ్రీనివాసరావు, వేల్పుల భాస్కర్, రైతు సంఘం నాయకులు తాళ్లూరి పాపారావు, ధర్మారావు, కుమారి కృష్ణ ,వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భారత మొదటి మహిళా రాష్ట్రపతి
# జయంతి వేడుకలు


**తాళ్ళపూడి డిసెంబర్ 19సీమకిరణం :** భారత మొట్టమొదటి మహిళా రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ జయంతిని తాళ్ళపూడి మండలంలోని రాగోలపల్లి గ్రామం లో ఉన్న మండల



పరిషత్ ప్రాథమిక పాఠశాల లో మంగళవారం నిర్వహించబడింది. ఈ సందర్భంగా పాఠశాలలో పాటిల్ చిత్ర పటం వద్ద విద్యార్థులు, ప్రధానోపాధ్యాయుడు నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు ప్రతిభా పాటిల్ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. ఈమె భారత దేశానికి 12వ రాష్ట్రపతి మొట్టమొదటి మహిళా రాష్ట్రపతి పాటిల్ మరాఠీ కుటుంబంలో 1934 డిసెంబర్ 19 జన్మించారు. ఈమె పూర్తి పేరు ప్రతిభా దేవి సింగ్ పాటిల్ ఈమె భారతీయ సామాజికవేత్త మరియు న్యాయవాది. 27 సంవత్సరాల వయసులో మహారాష్ట్ర శాసన సభకు ఎన్నికయ్యారు. మహారాష్ట్ర శాసన సభలో వివిధ కేబినెట్ పోర్ట్ పొలియోలను నిర్వహించారు. రాజస్తాన్ కు 17వ గవర్నరుగా నియమితులయ్యారు. 2007 జులై 19న రాష్ట్రపతి ఎన్నికల్లో గెలుపొందారు. అనేక పదవులు నిర్వహించారు. ఎక్కువ విదేశీ పర్యటనలు చేసినట్లుగా పేరు పొందారు. విద్యార్థులు కూడా అత్యున్నత పదవుల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ పిసిసి ప్రెసిడెంట్ గిడుగు రుద్రరాజు కి స్వాగతం పలికిన
# తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కొవ్వూరు డిసెంబర్ 19సీమకిరణం :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పిసిసి ప్రెసిడెంట్ గిడుగు రుద్రరాజు మరియు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ కాకినాడ జిల్లా పర్యటనను ముగించుకొని హైదరాబాద్ వెళ్ళుటకు రాజమండ్రి విమానాశ్రయానికి చేరుకున్న సందర్భం గా తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్ అరిగేలా అరుణకుమారి, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ జేస్ట సతీష్ బాబు ముళ్ళ మాధవ్ డాక్టర్ వడయార్ కూరాకుల సత్యనారాయణ శాఖ పుల్లారావు గన్నిన రామానాయుడు శ్యామ్ కర్రీ గణేష్ ముప్పిడి శ్రీను జైన్ ఐలా శేషగిరి మొదలైన వాళ్ళు పాల్గొని స్వాగతం పలికారు.



# బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు


**కడప రూరల్ డిసెంబర్ 19సీమకిరణం:** నగర శివారు తిలక్ నగర్ లో ఉన్న బాప్టిస్ట్ చర్చి లో మంగళవారం 19వ వార్షికోత్సవం, సెమి క్రిస్మస్ వేడుకలు చర్చి వారు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో డా బి సుధీర్ క్రిస్టమస్ సందేశాన్ని అందిచారు బాప్టిస్ట్ చర్చి క్యాలెండర్ ను స్థానిక సంఘ కాపరి డా ప్రసాద్ రావు ప్రెసిడెంట్ ప్రకాష్ రాజు లు ఆవిష్కరించారు యూత్ ఆధ్వర్యంలో క్రిస్టమస్ కేక్ ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు, పాస్టర్ రేవ. అనిల్ కుమార్ ఆరాధనలో నడిపించారు. క్యాన్డిల్ సర్వీస్ చక్కటి నృత్యాలు, క్రిస్టమస్ స్కిట్ ను బాప్టిస్ట సంఘ సభ్యులు చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు పాస్టర్లు. కృపానంద్, దేవదాస్, యోహాను, అబ్నేరు, యదిద్య, షలోమ్ దాస్, దార్ల ప్రసాద్ రావు, కిరణ్ గుప్త, టోనీ డేవిడ్, పుష్పరాజ్ లలితమ్మ, రెజీనా సుదీర్, ప్రసన్న, బాప్టిస్ట్ సంఘపెద్దలు. దేవభూషణం, ఏసోబ్, జాషువా, బాబురా వు, నెహ మ్య, పాల్గొన్నారు సభ్యులు విశ్వాసులు అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు



## శ్రీ గాయత్రీ దేవి ఆలయ నిర్మాణానికి 42వేల విరాళమందించిన
# ఆలూరు వైకాపా ఇంచార్జి గుమ్మనూరు నారాయణ స్వామి, మంత్రి తనయుడు గుమ్మనూరు ఈశ్వర్

**కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు,ఆలయ కమిటీ నిర్వాహకులు**

**హొళగుంద డిసెంబర్19సీమకిరణం:** మండల కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద నిర్మిస్తున్న గాయత్రీ మాత ఆలయ నిర్మాణానికి ఆలూరు వైకాపా ఇంచార్జి గుమ్మనూరు నారాయణ స్వామి, మంత్రి తనయుడు గుమ్మనూరు ఈశ్వర్లు 42వేల రూపాయల విరాళాన్ని అందిస్తూ, దేవి మాత ఆలయనిర్మాణం కోసం తామిచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. ముందుగా వారు గ్రామంలోని యువ నాయకుడు తోక వెంకటేష్ కుమార్తె వివాహానికి ముఖ్య అతిథులుగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఆయన్ను గ్రామ పెద్దలు వైకాపా పార్టీ నాయకులు బాణాసం చాలను కాల్చి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామ పెద్దలు పార్టీ నాయకులతో కలిసి వివాహ మహోత్సవంలో పాల్గొన్నారు. శ్రీ గాయత్రీ దేవి ఆలయ నిర్మాణం కోసం తాము ఇదివరకు మాట ఇచ్చిన ప్రకారం 42 వేల రూపాయల విరాళాన్ని అందించి గాయత్రి మాత తమకు మరియు తమను నమ్ముకొని వెన్నంటి ఉండే కార్యకర్తలకు హొళగుంద ప్రజానీకానికి అంతా మంచే చేయాలని ప్రార్థించారు. అంతేకాకుండా ముఖ్యంగా రైతులకు సకాలంలో వర్షాలు పడే వారు పండించిన పంటలు అధిక దిగుబడినిస్తూ లాభాలను తీసుకురావాలని భగవంతున్ని ఆకాంక్షించారు. అలాగే గ్రామస్తులు కూడ్లూరు ఈరప్ప, సిందువాలం కృష్ణ, గురళ్ళు మల్లి, తదితరులు ఆలయనిర్మాణం కోసం చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజా పంపన్న గౌడ్, వైకాపా కన్వీనర్ షఫీవుల, ఎంపీపీ తనయుడు ఈసా, తోక వెంకటేష్ దంపతులు, బాగోడి పాలాక్షి, బాగోడి రాము, జెడ్పిటిసి బావ శేషప్ప, వైస్ ఎంపీపీ భర్త సిందువాళ్ళం హనుమప్ప, ఎంపీటీసీలు మల్లికార్జున, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# తప్పుల తడకగా ప్రభుత్వ భూ రి సర్వే

### రీ సర్వే పేరుతో పొట్ట భూములకు సైతం మిగులు భూమిగా మార్పు

### అయినోడికి అందలం పేదోడికి శాపంగా మారిన భూరి సర్వే....గమ్య గోచరంగా మారిన పట్టాభూమి రైతుల భవితవ్యం

**హొళగుంద డిసెంబర్ 19సీమకిరణం:**

మండలంలో ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే అయినోడికి అందలం పేదోడికి శాపంగా మారిందని మండలంలోని ఆయా గ్రామాల రైతులు భూ రిసర్వే పై ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద మండలానికి చెందిన ముద్దటమాగి గ్రామ రైతులు ప్రభుత్వం చేపట్టిన భూ రి సర్వే తమ పాలిట శాపంగా మారిందని ఇందులో భాగంగానే తమ భూములకు పట్టాలు కలిగి ఉన్న రీ సర్వేలో మాత్రం తమ భూముల సర్వే తాము పట్టా కలిగి ఉన్న విస్తీర్ణం కంటే కూడా తక్కువగా చూపిస్తూ ఆన్లైన్లో మిగులు భూమిగా అధికారులు చేర్చుతున్నారని దీనివల్ల తాము ఎన్నో ఏళ్లుగా సాగులో ఉన్న భూమిని సైతం వదులుకోవాల్సి వస్తుందని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. ఈ ఆందోళనకు రైతు సంఘం నాయకులు సమ్మతగేరి తప్పెట రామిరెడ్డి రైతుల పక్షాన ఉంటూ, ప్రభుత్వం తీసుకోచ్చిన భూ రిసర్వ్ పథకం అధికారుల చర్యల వల్ల తప్పులు తడకగా మారుతూ, గోల్మాల్ లకు ఆసరాగా నిలిచిందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూ సర్వే ద్వారా సాగులో ఉన్న రైతులకు పక్కాగా పత్రాలను ముందు పరిచి వారికి భూ హక్కును సమర్పించాలని ఈ పథకం ప్రారంభించారని, అయితే స్థానికంగా ఉన్న అధికారులు భూ సర్వే పేరుతో సాగులో ఉన్న రైతుతోపాటు అసైన్మెంట్ భూములను కలిగి ఉన్న నిరుపేద రైతులకు కూడా ఇచ్చిన భూములలో తప్పులు తప్పులుగా సర్వేలో చేపట్టి తమ హద్దులను నిర్ణయించడంలో జరుగుతున్న అవకతవకలతో పాటు, ఎన్నో ఏళ్లుగా ఆన్లైన్లో



ఉన్న పేర్లకు బదులు కోతవారిని నమోదు చేసేందుకు లబ్ధిదారుల నుండి కాసులకు కక్కుర్తి పడుతూ ఖాతాలను మారుస్తున్నారని భూ రీ సర్వే చేపట్టే సర్వేయర్లపై ప్రతి చోట అక్రమాలు బహిర్గతమవుతున్నాయని ఆయన తెలిపారు. అంతేకాకుండా భూ సర్వే పేరుతో సర్వేయర్లు పలుచోట్ల అందిన కాటికి దోచుకుంటూ అటు పట్టా కలిగిన రైతన్నలకు, అసైన్మెంట్ పట్టా కలిగిన రైతులకు కూడా మిగులు భూమి పేరుతో అందిన కాటికి దోచుకుంటూ పబ్బం గడుపుతున్నారని, తిరిగి రైతులు తమ పొలాలను మిగులు భూమి నుండి తీసి ఆన్లైన్లో ఎక్కించాలంటే, మళ్లీ వారి నుండి జేబులు చిల్లులు పడేలా దోచుకోవడమే కాక, ఆన్లైన్లో ఎక్కించాలంటే కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు.

**రీ సర్వే అంతా తప్పులతడక:-** మండలంలో రీ సర్వే పూర్తి అయిన రెవిన్యూ గ్రామాలలో రికార్డులను తనిఖీ చేసి నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని అధికారుల వద్ద మొరపెట్టుకుంటుంటే అధికారులు మాత్రం వారి మొరను



ఆలోచించకుండానే ఆ రైతుకు ఎన్నో ఏళ్లుగా తాము ఆ భూమిపై సాగులో ఉన్నా కూడా తాతలనాటి ఆస్తిని సైతం వాటికి రికార్డులను తెస్తే వాటిని పరిశీలించి ఆన్లైన్లో ఎక్కిస్తామని చెబుతూ వారి నుండి అందిన కాటికి దోచుకోవడమే కాక కాలయాపన చేస్తున్నారని పలుచోట్ల ఇప్పటికే ఈ భూ సర్వే పై అభ్యంతరాలు కూడా వ్యక్తం అవుతున్నాయని రైతు సంఘం నాయకులు సమ్మతగేరి తప్పెట రామిరెడ్డి రైతుల పక్షాన ఉంటూ అధికారుల పనితీరుపై మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి రైతులు సమర్పించిన డాకుమెంట్స్ సర్వే రిపోర్ట్, వీ ఆర్వో, ఆర్ ఐ స్టేట్మెంట్స్ ఆర్ ఎస్ ఆర్ మ్యాన్యువల్ అడంగల్ అన్ని తనిఖీ చేసి సవరణలు చేపట్టి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

# ఘనంగా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం

**ఆత్రేయపురం డిసంబర్19సీమకిరణం:** మండలంలో ఘనంగా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మండలం ఎంపిపి కుండా అన్నపూర్ణ, జడ్పిటిసి బోనం సాయి బాబు పాల్గొని, మాట్లాడారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు ఈ వైజ్ఞానిక ప్రదర్శనలు దోహద పడతాయని, విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సాహించాలన్నారు. అలాగే మండల ఎంపిడివో నాతి బుజ్జి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సాహిస్తే, రాబోయే రోజుల్లో శాస్త్రవేత్తలు కాగలరన్నారు. మహాత్మా గాంధీ ఎయిడెడ్ పాఠశాలల కరస్పాండెంట్ పి. ఎస్. రాజు పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు శాస్త్రీయ పరిశోధనలపై ఆశక్తి పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు వర ప్రసాద్, పాచ్చా సాహెబ్, పాఠశాలల ప్రధానోపాద్యాయులు సుబ్బలక్ష్మి, ఉపాధ్యాయులు, ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేయుటకు మహాత్మా గాంధీ జూనియర్ కళాశాల అధ్యాపకులు బి. వెంకటేశ్వర రావు, శివ కుమార్, నాగలక్షి, లావణ్య సుమ, రవిరాజు, ఎస్. వి. వి. ప్రసాద్, వాసుకి, వెంకటరాజు, సురేష్, పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## ధనుర్మాసం సందర్భంగా
# తితిదే ధార్మిక కార్యక్రమాలు ప్రారంభం

**రుద్రవరం డిసెంబర్ 19సీమకిరణం** ధనుర్మాసం సందర్భంగా రుద్రవరం మండలం, నర్సాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మరియు శ్రీ రామాలయం నందు



తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆలయకమిటీ మరియు ధార్మిక సభ్యులచే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ నిర్వాహకులకు ఎటువంటి ఆర్థిక భారం లేకుండా తిరుమల తిరుపతి దేవస్థానములు వాడవాడలా, గ్రామ గ్రామాన ధార్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నాలుగు రోజులపాటు జరిగే భజనలు ఉపన్యాసముల కార్యక్రమాలలో భాగంగా మొదటి రోజు స్థానిక భజన మండలిచే భజనలు, ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్ చే శ్రీమద్రామాయణంపై ప్రవచనం జరిగినది. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచార మండలి సభ్యులు టి. వి. వీరాంజనేయరావు, ఆలయకమిటీ మరియు భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సామకోటిని
# అభినందించిన టిడిపి యువనేత

**యువగళం ముగింపు బహిరంగ సభను జయప్రదం చేయడానికి వెళ్లిన సామకోటి**


**పుట్టపర్తి డిసెంబర్ 19 సీమకిరణం:** అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల కోసం పోరాడుతూ పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న స్వర్ణాంధ్ర సృష్టికర్త అమరావతి అభివృద్ధి ప్రదాత తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయు డు యువ కిరణం జాతీయ ప్రధాన కార్యదర్శి మా యువనేత నారా లోకేష్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల 20వ తేదీ భోగాపురం మండలం పోలిపల్లిలో నిర్వహించనున్న టీడీపీ యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు దశలో పాల్గొని వారు చేసినటువంటి కార్యక్రమాలు లోకేష్ బాబు కి వివరిస్తున్న శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ అనంతరం ఈ సందర్భంగా స్థానికంగా ఈ మేరకు మంగళవారం నాడు పత్రిక ముఖంగా ఆయన మాట్లాడుతూ.. కోట్లాది మంది ప్రజల గొంతుకనే లోకేష్ తన గళంగా వినిపించారని యువగళం పాదయాత్ర అన్ని ప్రాంతాల్లో సరికొత్త రికార్డులను నెలకొల్పిందని లోకేష్ పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణను చూసి వైసీపీ నాయకులు దాడులకు పాల్పడ్డారని, ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయిన జగన్.. పాదయాత్రను అడ్డుకొనేందుకు రకరకాల విన్యాసాలు చేశారు అసమర్థ పాలనపై గళం విప్పితే సమస్యలను విశ్లేషించుకోవడం మాని ప్రశ్నిస్తున్న లోకేష్ గొంతు నొక్కాలని చూశారని యువగళం పాదయాత్ర ప్రజాచైతన్యంలో సంపూర్ణ విజయం సాధించిందని, ఈనెల 20వ తేదీ భోగాపురం మండలం పోలిపల్లిలో నిర్వహించనున్న టీడీపీ యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు దశకు వచ్చేసింది. ఈఏడాది జనవరి 27న ప్రారంభమైన పాదయాత్ర ఈనెల 20తో ముగియనుంది వారు చేస్తున్నటువంటి కార్యక్రమాలు నారా లోకేష్ బాబు తెలియజేశారని అనంతరం సత్య సాయి జిల్లాలో పుట్టపర్తి నియోజకవర్గంలో పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని మా దృష్టికి తీసుకొచ్చారని రాబోయే రోజుల్లో మీకు తగిన గుర్తింపు వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని సామకోటి ఆదినారాయణ కి, యువ నేత నారా లోకేష్ బాబు భరోసా కల్పించారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# వరి పైరును పరిశీలించిన ఏ డి ఏ

**దగదర్తి డిసెంబర్19 సీమకిరణం** సహయ వ్యవసాయ సంచాలకులు Ch నాగరాజు మరియు వ్యవసాయ అధికారి SA రహీం : దగదర్తి మండలం పెదపుత్తేడు గ్రామం లో సాగు చేస్తున్న వరి పైరును పరిసీలించారు. పంటలో ఆకు చుట్టు పురుగు ఉనికిని గమనించిన అధికారులు రైతులకు పలు సూచనలు చేసారు. ఒక ఎకారనికి 500%ఎశ్రీ% వేప నూనెను పిచికారి చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆయ పంటల పంట నమోదు ను పరిశీలించారు. వ్యవసాయానికి సంబంధించి సలహాలు అందజేశారు.



## తాళ్లపూడి మండలంలో రాత్రిళ్ళు ఇసుకదందాని
# అడ్డుకున్న తెలుగు తమ్ముళ్లు

**తాళ్ళపూడి డిసెంబర్ 19 సీమకిరణం :**

మండలంలోఉన్న తాడిపూడి ఇసుక ర్యాంప్ లో యద్దేచ్చగా జరుగుతున్న ఇసుక దందాని అడ్డుకున్న తెలుగు తమ్ముళ్లు ,ఇంకా ర్యాంపులోనే ధర్నా చేస్తున్న తెలుగు తమ్ముళ్లు ఈ వైసీపీ ఇసుక దందా ఇంకెన్నాళ్లు ? తెలుగుదేశం కార్యకర్తలారా రండి కదిలి రండి అని జరుగుతున్న అవినీతి అక్రమాలని అడ్డుకుందాం అని సామాన్యులకు అదే విధంగా చిన్నచిన్నపడవ కార్మికులకు అండగానిలబడి డ్రెడ్జింగ్ ఇసుక అక్రమాలని అడ్డుకుందాం అని తెలిపి పడవ కార్మికులకు అండగా ఉద్యమిద్దాం అంటూ గత వారం రోజులుగా అడ్డగోలుగా ఇసుక రవాణా చేస్తూ తాళ్లపూడి మండలంలో రాత్రిళ్ళు అడ్డగోలుగా ఇసుక డ్రెడ్జింగ్ చేస్తో రాత్రి గోదావరిలో అడ్డ గొలు ఇసుక దోపిడీ డ్రెడ్జింగ్ ని అడ్డుకున్నర్యాంపులో ధర్నా చేస్తున్న తెలుగు తమ్ముళ్ల యువగళం ఈ ఇసుక దోపిడీని ఆపకపోతే ప్రజలతోనే పోరాటానికి నాంది పలుకుతాం అని ఇలాంటి అక్రమ ఇసుక రవాణాని సామాన్యుడు కూడా ఖండించక పోతే అవినీతి పరులు రాజ్యమేలతారు అంటూ ఇప్పడికైనా మా పోరాటంలో మాకు అండగా నిలబడండి అని బోట్ కార్మికుల కోసం , సామాన్యుకోసం ఒక అడుగు మేము ముందుకు వేసాము . మాతో కలిసి అడుగులు వెయ్యండి అని ఈ అక్రమ ఇసుక రవాణా కి చరమ గీతం పాడండి అంటూ తాళ్ళపూడి మండల యువగళం నాయకులు కాకర్ల సత్యంద్ర ప్రసాద్ తెలిపారు.

సీమకిరణం



# నందీశ్వరస్వామికి విశేషపూజ

**శ్రీశైలం(దేవస్థానం)డిసెంబర్ 19 సీమకిరణం** లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారం రోజు ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న



స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది.ప్రతి మంగళ వారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీ సేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యా సమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను జరిపించబడుతుంది.ఆ తరువాత సందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది.వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామి వారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది.చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

# పిఠాపురం వైఎస్సార్సీపీ టిక్కెట్ రేసులో అనుబాబు

### పెండెంకు టిక్కెట్ లేదని తేలడంతో గీతతో పాటు

### బుర్రా అనుబాబు టిక్కెట్ కోసం విశ్వ ప్రయత్నాలు

**పిఠాపురం :** వైఎస్ఆర్సీపీ అధినాయకత్వం సొంత సర్వే ద్వారా పిఠాపురం సీటు సిట్టింగ్ ఎమ్మెల్యే పెండెం దొరబాబుకు ఇవ్వకుండా పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత కాకినాడ ఎంపి వంగా గీతా విశ్వనాథ్ కు టిక్కెట్ ఇస్తారనే ప్రకటనలతో... గతంలో పిఠాపురం టిక్కెట్ ఆశించి భంగపడిన ప్రస్తుత జిల్లా జడ్పీ వైస్ చైర్మన్, ఆదర్శ ఇంజనీరింగ్ కళాశాల అధినేత, పూర్వీకుల నుంచి రాజకీయ చరిత్ర నేపథ్యం వున్నటువంటి బుర్రా అనుబాబు టిక్కెట్ రేసులో ముందు వరుసలో వున్నట్లు పార్టీ నాయకులు చెబుతున్నారు. రైతుల పట్ల అవగాహన కలిగిన వ్యక్తిగా, స్థానికంగా అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తిగా బుర్రా వారి కుటుంబానికీ అపారమైన రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తిగా, విద్యావేత్తగా అన్ని అర్హతలు కలిగి ఉన్న బుర్రా అనుబాబుకు టిక్కెట్ ఇస్తే గెలుపు ఖాయమని నియోజక వర్గ ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. వైఎస్ఆర్ పార్టీలో కీలక నేతగా వున్నటువంటి అనుబాబు టిక్కెట్ ఇస్తే గెలుపు సాధిస్తారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం పిఠాపురం సీటు వంగా గీతా విశ్వనాథ్ వర్సెస్ బుర్రా అనుబాబు ఇద్దరిలో తేలనుందని పార్టీ శ్రేణులు లెక్కలు వేస్తున్నారు. పిఠాపురం సీటు ఎవరిని వరిస్తుందో మరో రెండు రోజుల్లో తేలనుంది.

# రాజ్యాధికారం సాధించడం ద్వారా అభివృద్ధి సాధ్యం

### బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పరంజ్యోతి

**పిఠాపురం :** రాజ్యాధికారం సాధించడం ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పరంజ్యోతి అన్నారు. స్థానిక ఉప్పాడ సెంటర్ వద్ద మంగళవారం బహుజన సమాజ్ పార్టీ యొక్క ఆశయాలను ఆదర్శంగా వివరించడానికి సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ప్రజలకు తమ పార్టీ యొక్క ఆదర్శాలను,ఆశయాలను తమ మాటల్లో క్లుప్తంగా వివరించారు. జిల్లా జనరల్ సెక్రటరీ ఖండవల్లి లోవరాజు మాట్లాడుతూ బహుజనులకు అధికారం రావడంతో మాత్రమే అభివృద్ధి సాధ్యపడుతుందని, నిరుద్యోగులు ఉద్యోగాలు అడుగుతుంటే వాళ్లకి పెన్షన్ ఇస్తారని కొన్ని పార్టీలు అంటున్నాయని, కొందరేమో రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యో గతను అసలు పట్టించుకోవడంలేదని, తమ పిల్లలకు కావాల్సింది ఉద్యోగాలని, వచ్చే ఎన్నికలలో తమ పార్టీ అభ్యర్థులు ప్రతి నియోజకవర్గంలోని నిలబడతారని ప్రజల వారం దరికీ ఓట్లు వేసి అధికారంలోకి తీసుకువచ్చి తమను ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్య క్రమంలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు కండవల్లి రాజు, దడాల అజిత్, యేసు రత్నం, మణికుమార్, నూకరాజు, నాగ వెంకటశివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

### దేశ రాజధాని న్యూ ఢిల్లీలో

# నూతన తెలంగాణ భవన్ నిర్మిస్తాం..

**హైదరాబాద్ :** తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా దేశ రాజధాని న్యూ ఢిల్లీలో నూతన తెలంగాణ భవన్ నిర్మిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. న్యూ ఢిల్లీలోని తెలంగాణ భవన్, ఆంధ్రప్రదేశ్ భవన్ రెండు రాష్ట్రాల మధ్య ఉన్న ఉమ్మడి ఆస్తుల



విభజనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. న్యూ ఢిల్లీ లోని తన నివాసంలో ఈ అంశంపై తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, భవన్ ఓఎస్డీ సంజయ్ జాజుతో ఈరోజు ఆయన సమీక్ష నిర్వహించారు. భవన్ మొత్తం విస్తీర్ణం ఎంత? అందులో ఉన్న భవనాలు, వాటి స్థితి, అందులో తెలంగాణ వాటా వివరాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడిగా 19.781 ఎకరాల భూమి ఉందని అధికారులు తెలిపారు. ఇందులో ఉమ్మడి భవన్ పరిధిలోని 8.781 ఎకరాల్లో శబరి బ్లాక్, అంతర్గత రోడ్లు, గోదావరి బ్లాక్, 3.359 ఎకరాల్లో ఓల్డ్ నర్సింగ్ హాస్టల్, 7.641 ఎకరాల్లో పటౌడి హౌస్ ఉన్నాయని అధికారులు తెలిపారు. తెలంగాణ వాటా కింద ఎంత భూమి వస్తుందని సీఎం ప్రశ్నించారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం మన రాష్ట్రం తెలంగాణకు 8.245 ఎకరాల భూమి వస్తుందని, ఏపీకి 11.536 ఎకరాలు (41.68:58.32 నిష్పత్తి లో) వెళుతుందని అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ప్రస్తుత భవనాల స్థితి, అధికారులు, సిబ్బంది నివాస గృహాల స్థితిపై సీఎం ఆరా తీశారు. మూడు, నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించినవి కావడంతో చాలా వరకు శిథిలావస్థకు చేరాయని, మరమ్మతులు చేయిస్తున్నామని రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తెలిపారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా నూతన భవనం నిర్మించుకుందామని ఈ సందర్భంగా సీఎం అన్నారు. అంతకు ముందు రెండు రాష్ట్రాల మధ్య ఉన్న ఆస్తుల విభజనపై దృష్టి సారించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుతం భవన్ మ్యాప్ ను పరిశీలించారు. ఆస్తుల విభజనపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.

### జగనన్న.. అంగన్వాడిల అక్క చెల్లెమ్మల....

# సమస్యలు పరిష్కరించండి

### అంగన్వాడిల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు

### కాంగ్రెస్ నంద్యాల పార్లమెంటు జిల్లా డీసీసీ అధ్యక్షులు లక్ష్మీ నరసింహా

**కర్నూలు టౌన్, డిసెంబర్ 18 సీమకిరణం :** జగనన్న.. గత వారం రోజులు గా అంగన్వాడి అక్క, చెల్లెమ్మల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తం గా చేపడుతున్న సమ్మె పై ఎందుకు నోరు మెదపడం లేదని కాంగ్రెస్ నంద్యాల పార్లమెంటు జిల్లా డీసీసీ అధ్యక్షులు లక్ష్మీ నర సింహ డిమాండ్ చేశారు. మంగళవారం నంద్యాల చెక్ పోస్ట్ సమీపంలోని దామోదర్ సంజీవయ్య భవనంలో లక్ష్మీ నరసింహ పార్టీ నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ అంగన్వాడి అక్క చెల్లెమ్మల సమస్యల పరిష్కా రం కోసం దాదాపు వారం రోజు లుగా సమ్మె చేస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చూస్తూ చూడనట్టు వ్యవహరించడం చూసి చూడనట్లు వ్యవ హరించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఎన్నికల కంటే ముందు తెలంగాణ కంటే రూ.1000 ఎక్కువ జీతం అంగన్వాడి వర్కర్స్ కి ఇస్తానని చెప్పి మాటిచ్చి మడమ తిప్పడం కదా అని ప్రశ్నించారు.



**న్యాయమైన డిమాండ్స్...**సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రాట్యూటీ అమలు చేయాలి.రూ.26 వేల వేతనం చెల్లించాలి. రూ.10 లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం, రిటైర్డ్ అయిన తర్వాత రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద రూ.5లక్షలు ఇవ్వాలి. జీతంలో సగం పింఛన్ పథకాన్ని కూడా అమలు బిజెపి ప్రభుత్వం పేదరికము పోషక ఆహార లోపం ఆకలి సమస్యను పూర్తిగా నిర్లక్ష్యం చేసి ఐసిడిఎస్ కి అరకొర నిధులు కేటాయించడం అన్యాయం. 48 ఏళ్ల నుంచి గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు సేవలు అందిస్తున్నప్పటికి ఉద్యోగ భద్రత లేకపోవడం దారుణం. అంగన్వాడిలకు ఉద్యోగ భద్రత కల్పించాలి. అంగన్వాడిల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు వారికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని లక్ష్మీ నరసింహ వెల్లడించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వారి సమస్యలు పరిష్కరించక పోతే కేంద్రం,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీల సమ స్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని లక్ష్మీ నరసింహ వారికి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నాగలింగం, నంద్యాల పార్ల మెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కో-ఆర్డినేషన్ సభ్యులు వడ్డే సాంబశివుడు, రైతు సంఘం అధ్యక్షుడు సంధ్య వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఏఆర్డి సమస్త ఆధ్వర్యంలో చింతగుంట లో

# నిత్యవసర సరుకులు పంపిణీ

**కావలి డిసెంబర్ 18 సీమకిరణం** ఇటీవల మిచంగ్ తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు నిరాశలైన గిరిజనులకు ఏ ఆర్ డి సంస్థ వ్యవస్థాపకులు ఎస్కే బషీర్ ఆధ్వర్యంలో



చింతగుంట, చాకిరేగుంట గ్రామాలలో 50 కుటుంబాలకు తుఫాన్ బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తుఫాన్ కారణంగా



గిరిజన కాలనీలో నిత్యవసరలో సరుకులు అందక ఎస్సీ, ఎస్టీ గిరిజనులు ఎంతో ఇబ్బందులు పాలు అయ్యారని వారిని పట్టించుకునేందుకు నాథుడు కరువ య్యారని చెప్పారు. అయితే ఇది తెలుసుకున్న ఏఆర్డి సమస్త అధ్యక్షుడు బషీర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని అయితే వారు సహృదయంతో ఆయన మంచి మనసు చాటుకున్నారని గిరిజనులకు చాకిరేవు గుంటలో, వుడ్ హౌస్ పరిసర ప్రాంతంలో 40 కుటుంబాలకు మరియు చింతకుంటలో 50 కుటుంబాలకు కలిపి నిత్యవసర సరు కులు అనగా పప్పు బియ్యం చింతపండు పది రకాల కలబోసిన సరుకులను పంపిణీ చేయ డం జరిగిందని చెప్పారు. ముఖ్యంగా యువత ముందుకు రావాలని ఇలాంటి కార్యక్ర మాల్లో తమ వంతు కృషి చేయాలని ఎస్సీ ఎస్టీ దళిత సంఘాల నాయకురాలు బాపట్ల సత్యవతి కోరారు. ఈ కార్యక్రమంలో యానాది కమిటీ సభ్యులు ఏళ్ల రవి, పొట్లూరు కీర్తి యానాది సమైక్య అధ్యక్షురాలు బాపట్ల సత్యవతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భగవద్గీత కంఠస్థ పోటీలు


**కర్నూలు టౌన్, డిసెంబర్ 18 సీమకిరణం :** విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యం లో ప్రతి సంవత్సరం నిర్వహిం చ నున్న భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు కర్నూలు శివారు జి పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ వద్ద గల విజ్ఞానపీఠంలో నిర్వహించబడుతుందని విజ్ఞాన పీఠం కరస్పాండెంట్ మరియు విభాగ్ సేవ ప్రముఖ్ శ్రీ పి పి గురుమూర్తిలు ఒక ప్రకటనలో తెలిపారు. గురుమూర్తి ఈనెల 16వ తేదీ కర్నూలు నగరంలోని పాఠశాల విద్యార్థులకు భగవద్గీతలోని తొమ్మిదో అధ్యాయములో కంఠస్థ పోటీలు నిర్వహిస్తు న్నట్లు కూడా తెలిపారు. 3,4,5తరగతుల విద్యార్థులకు ఈ అధ్యాయంలో 1 నుండి 10 శ్లోకాలు వరకు 6,7 తరగతుల విద్యార్థులకు తరువాత 1నుండి 15 శ్లోకాలు వరకు 8, 9 తరగతుల విద్యార్థులకు 1 నుండి 20 శ్లోకాలు వరకు కంఠస్థం చేసి చెప్పవలసి ఉంటుంది. కర్నూలు నగరంలోని వివిధ పాఠశాలల యాజమాన్యం ఉపాధ్యాయులందరి సహ కారంతో భగవద్గీతలోని తొమ్మిదో అధ్యాయం అనగా రాజవిద్యా రాజగుహ్యా యోగము శ్లోకాలు కరపత్రాల ద్వారా అన్ని పాఠశాలలకు అందించబడ్డారని అన్నారు. ప్రతి సంవత్సరం యథా రీతిగా విజ్ఞాన పీఠం ఉన్నత పాఠశాల లో నిర్వహించనున్నట్లు తెలి పారు. దీనిని గమనించి విద్యార్థులందరినీ ఈ కంఠస్థ పోటీలలో పాల్గొనే విధంగా తయారు చేయగలరని సవినయ మనవి చేస్తున్నట్లు తెలిపారు.

### తెలంగాణలో 5 కరోనా

# పాజిటివ్ కేసులు..

### కొత్త వేరియంట్‌పై అప్రమత్తమైన గాంధీ ఆస్పత్రి

**హైదరాబాద్ :** కరోనా కొత్త వేరియంట్ కేసులతో తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. కరోనా చికిత్సలకు నోడల్ కేంద్రంగా ఉన్న గాంధీ ఆస్పత్రి సిబ్బంది కూడా అప్రమత్తమై.. కొవిడ్ కేసుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎప్పుడు రోగులు వచ్చినా చికిత్సలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు తెలిపారు.. సాధారణ



రోగుల కోసం 30 పడకలు, గర్భిణుల కోసం మరో 20 ప్రత్యేకంగా కేటాయించినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు మన వద్ద అలాంటి కేసులు బయటపడలేదని చెప్పారు.. ఈ వేరియంట్‌లో జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి లక్షణాలు ఉంటాయి. కొంతమందిలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తనున్నాయి. కేసులు పెరిగితే మళ్లీ టెస్టులు చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు..

### వైకుంఠపురం లో ఆంధ్రప్రదేశ్ కు

# జగన్ ఏ ఎందుకు కావాలి కార్యక్రమం

**కావలి డిసెంబర్ 19 సీమకిరణం** వైకుంటపురం సచివాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలనే కార్యక్రమం మంగళవారం చేపట్టారు .ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా వైస్సార్సీపీ ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షులు పందిటి కామరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆంధ్రప్రదేశ్ కు జగనన్నే ఎందుకు కావాలని కార్యక్రమాన్ని యొక్క విశేషాన్ని తెలియజేశారు.కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమం లో ముందుకు ఏవిధంగా తీసుకువెళ్తున్నారు అలాగే జగన్మోహన్ రెడ్డి అభివృద్ధిలో దేశంలోనే అగ్రగామిగా ముందుకు తీసుకుపోతున్నాడు వివరించారు.మంచి చేసాడు కాబట్టే జగన్ ను మరోసారి గా మన శాసనసభ్యులు ప్రతాపరెడ్డి ని మూడోసారి ఎమ్మెల్యే గా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వాలలో సంక్షేమం కోసం ప్రజలు బారులు తీరే వాళ్ళని నేడు ఆ బాధలు ప్రజల్లో ఎక్కడ కనిపించడం లేదని సంక్షేమమే నేరుగా తమ ముంగిట్లో చేరుతుందని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ 100% నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని చెప్పారు. పరిపాలన ముంగిట్లోనే ఉంటే మరోసారి



చంద్రబాబు నాయుడు లాంటి దుర్మార్గున్ని నమ్మి ప్రజలు మోసపోవద్దని చంద్రబాబు నాయుడు వస్తే జన్మభూమి కమిటీలు తప్ప పేద ప్రజలకు, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగదని ఆయన హితబోధం చేశారు. కులాలకు పార్టీలకు అతీతంగా నీతివంతమైన పరిపాలన అందిస్తున్న జగన్ కావాలా లేఖ జన్మభూమి కమిటీలతో మోసం చేసిన చంద్రబాబు కావాలా ప్రజలే నిర్ణయం తీసుకోవాలని కోరారు



. ఈ కార్యక్రమం లో మాల్యాద్రి ఏగురి చిన్న పుల్లయ్య పరుశు మాల్యాద్రి కుందుర్తి శ్రీనివాసులు జేఏసీ కన్వీనర్ నాయకులు రాజశేఖర్, , మున్సిపల్ అధికారులు సచివాలయం సిబ్బంది వాలెంటీర్స్ వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at Rayalaseema Printers , D.NO.70/108-18-32, Old Kallur, Kurnool. Andhra Pradesh. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830.website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com